RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :335 గురువారం , ఏప్రిల్ 2, 2026, పేజీలు -20 వెల :5/-

## అమరావతి బిల్లుకు చట్టబద్ధత కల్పించడాన్ని స్వాగతిస్తున్నాం... కానీ!



తెలంగాణ పత్రిక ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ఏర్పాటుకు చట్టబద్ధత కల్పిస్తూ లోక్ సభలో బిల్లు ఆమోదించడాన్ని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ స్వాగతించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఇదే సమయంలో ఆయన కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. తెలంగాణ రాష్ట్రానికి విభజన సందర్భంగా ఇచ్చిన హామీల అమలులో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. - మిగతా2లో

## రెండు పంచాయితీలకు వికాస్ పురస్కారాలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి : గ్రామీణాభివఅద్ధి, సుస్థిర పరిపాలనలో విశిష్ట ప్రతిభ కనబరిచిన తెలంగాణ పంచాయతీలకు జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక గుర్తింపు లభించింది. కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ప్రకటించిన 'దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారాలు' రాష్ట్రంలోని రెండు గ్రామ పంచాయతీల ను వరించాయి. వికారాబాద్ జిల్లా కోటేపల్లి మండలానికి చెందిన మోతుకుపల్లి గ్రామ పంచాయతీ 'గుడ్ గవర్నెన్స్' విభాగంలో జాతీయ అవార్డును దక్కించుకోగా, సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి మండల పరిధిలోని ఫసల్వాడి గ్రామ పంచాయతీ 'విమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ' విభాగంలో అత్యుత్తమ పురస్కారాన్ని సాధించింది. గ్రామ స్థాయిలో అత్యంత పారదర్శకమైన పరిపాలన అందించడం, అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వామ్యం చేయడం , మహిళా సాధికారత, భద్రత, - మిగతా2లో



## యుద్ధం ముగింపునకు సిద్ధమే షరతులు వర్తిస్తాయనన ఇరాన్



తెలంగాణ పత్రిక ప్రతినిధి : అమెరికా- ఇజ్రాయెల్‌తో కొనసాగుతోన్న యుద్ధాన్ని ముగించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ పేర్కొన్నారు. అయితే, తమకు కొన్ని బలమైన హామీలు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో - మిగతా2లో

## కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు తీపి కబురు


తెలంగాణ పత్రిక ప్రతినిధి :

తెలంగాణ రాష్ట్రంలోని వేలాది మంది కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక తీపి కబురు అందించింది. గత కొన్నేళ్లుగా వేతనాల చెల్లింపులో ఎదురవుతున్న తీవ్ర జాప్యం, మధ్యవర్తుల అక్రమాలకు అడ్డుకట్ట వేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఏప్రిల్ నెల నుంచి ఈ ఉద్యోగులం దరికీ నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లోనే జీతాలు జమ చేయాలని- మిగతా2లో

## రష్యాలో కుప్పకూలిన సైనిక విమానం

తెలంగాణ పత్రిక ప్రతినిధి :

క్రిమియాలో ఘోర విమాన ప్రమాదం జరిగింది. రష్యాకు చెందిన సైనిక విమానం కుప్పకూలింది. ఈ ఘటనలో 29 మంది దుర్మరణం చెందారు. ఆంటోనోవ్- 26 మోడల్‌కు చెందిన విమానం స్థానిక కాలమాన ప్రకారం మంగళవారం సాయంత్రం 6 గంటలకు క్రిమియా ద్వీపకల్పం మీదుగా వెళ్తోంది. అదే సమయంలో ఆ విమానానికి రాడర్‌తో సంబంధాలు - మిగతా2లో



## మంత్రి పొంగులేటి అక్రమాల పై హౌజ్ కమిటీ కోరాం

తెలంగాణ పత్రిక ప్రతినిధి : రాష్ట్రంలో జరిగే మైనింగ్ స్కామ్‌ను హరీశ్‌రావు అసెంబ్లీలో ఆధారాలతో సహా బయటపెట్టారని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. మైనింగ్ స్కామ్ మీద హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేశామని పేర్కొన్నారు. హౌస్ కమిటీ వేయడానికి సీఎం రేవంత్ రెడ్డికి ఏం సమస్య అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో పాడి కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. - మిగతా2లో



## రేషన్ కార్డుల తొలగింపు దుర్మార్గపు చర్య

తెలంగాణ పత్రిక ప్రతినిధి : రాష్ట్రంలో పేదలను రేవంత్ రెడ్డి సర్కార్ వేధిస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. రేషన్ కార్డుల విషయంలో పేదలకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. రేషన్ కార్డుల ఏరివేత అనే దుర్మార్గపు చర్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేయాలని కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై కవిత సీరియస్ అయ్యారు. పేదలకు అన్యాయం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆగ్రహించారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేదని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని కవిత - మిగతా2లో



## జిఎస్టీ వసూళ్లలో 8.8శాతం వృద్ధి




తెలంగాణ పత్రిక ప్రతినిధి : దేశంలో జిఎస్టీ వసూళ్లు నెలనెలా భారీగా వసూలు అవుతున్నాయి. దీంతో కేంద్రానికి భారీగా ఆదాయం సమకూరుతోంది. దేశంలో స్థూల వస్తు, సేవల పన్ను వసూళ్లు భారీగా నమోదయ్యాయి. మార్చి నెలకు గానూ 8.8 శాతం వృద్ధితో రూ.2 లక్షల కోట్ల మేర వసూళ్లు - మిగతా2లో

## అడుగంటుతున్న జూరాల ప్రాజెక్ట్



తెలంగాణ పత్రిక ప్రతినిధి : ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు ప్రాణాధారమైన జూరాల ప్రాజెక్టు ప్రస్తుతం డెడ్ స్టోరేజీకి చేరుకోవడంతో పాలమూరు రైతాంగం ఆందోళన చెందుతోంది. దీంతో సాగునీటితో పాటు, తాగునీటి కష్టాలు - మిగతా2లో

## హైదరాబాద్‌లో 'హైడ్రా' కొరడా..

### రూ.100 కోట్ల ప్రభుత్వ భూమికి విముక్తి



తెలంగాణ పత్రిక ప్రతినిధి : హైదరాబాద్‌లో ప్రభుత్వ భూముల పరిరక్షణకు ఏర్పాటు చేసిన 'హైడ్రా' మరో భారీ ఆపరేషన్ చేపట్టింది. రాజేంద్రనగర్ మండలం శాస్త్రిపురంలో ఆటస్థలం కోసం కేటాయించిన ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన ఐదు భవనాలను ఇవాళ కూల్చివేసింది. భారీ భద్రత నడుమ ఈ కూల్చివేత ప్రక్రియను పూర్తిచేశారు. - మిగతా2లో

## రెండు నెలలకు సరిపడా ముడి చమురు నిల్వలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి : రాబోయే రెండు నెలలకు సరిపడా ముడి చమురు నిల్వలు దేశంలో ఉన్నాయని పెట్రోలియం శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ బుధవారం నాడు తెలిపారు. రిఫైనరీలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయని, రిటైల్ అవుట్‌లెట్‌లలో ఇంధనం అందుబాటులో ఉందని, ఎలాంటి ఇంధన కొరత లేదని చెప్పారు. - మిగతా2లో



# అమరావతి బిల్లుకు చట్టబద్ధత కల్పించడాన్ని స్వాగతిస్తున్నాం... కానీ!

-మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014లో తెలంగాణకు పలు కీలక హామీలు ఉన్నాయని, వాటి అమలు విషయంలో కేంద్రం వివక్షపూరితంగా వ్యవహరించడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఐఐఎం, సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా వంటి కీలక ప్రాజెక్టులు ఇంకా ఆచరణకు నోచుకోలేదని అన్నారు. ఈ ప్రాజెక్టులు తెలంగాణ అభివృద్ధికి కీలకమని గుర్తుచేశారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు, పారిశ్రామిక ప్రోత్సాహకాలు వంటి అంశాల్లో కూడా కేంద్రం మాట తప్పిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక రాష్ట్రానికి చట్టబద్ధతతో ముందుకు తీసుకెళ్లే చర్యలు తీసుకుంటూ, మరో రాష్ట్రానికి ఇచ్చిన హామీలను విస్మరించడం సరైనది కాదని మంత్రి అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ విభజన చట్టంలో పొందుపరిచిన అన్ని హామీలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## రెండు పంచాయితీలకు వికాస్ పురస్కారాలు

-మొదటిపేజీ తరువాయి

గ్రామ స్థాయిలో అత్యంత పారదర్శకమైన పరిపాలన అందించడం, అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వామ్యం చేయడం , మహిళా సాధికారత, భద్రత, సంక్షేమ కార్యక్రమాల అమలులో చూపిన అసాధారణ కృషికి గుర్తింపుగా ఈ అవార్డులు లభించాయి. జాతీయ స్థాయిలో తెలంగాణ పంచాయతీలకు ఈ గౌరవం దక్కడం పట్ల రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణాభివృద్ధి, పారదర్శక పాలన , మహిళా సాధికారత దిశగా తమ ప్రభుత్వం తీసుకుంటున్న పటిష్టమైన చర్యలకు ఈ అవార్డులే నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. ఈ అద్భుత విజయాన్ని సాధించిన మోతుకుపల్లి, ఫసల్వాడి గ్రామ పంచాయతీల ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థాయి సిబ్బంది , గ్రామస్థులకు ఆమె హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఇలాంటి విజయాలు రాష్ట్రంలోని ఇతర పంచాయతీలకు గొప్ప ప్రేరణగా నిలుస్తాయని, భవిష్యత్తులో మరిన్ని గ్రామాలు అభివృద్ధి బాటలో నడిచి జాతీయ స్థాయిలో తెలంగాణ కీర్తిని చాటాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు.

## రష్యాలో కుప్పకూలిన సైనిక విమానం

-మొదటిపేజీ తరువాయి

అదే సమయంలో ఆ విమానానికి రాడర్‌తో సంబంధాలు తెగిపోయాయి. అయితే ఆ విమానం ఒక కొండను ఢీకొని కూలిపోయినట్లు తెలుస్తోంది. ప్రమాద సమయంలో విమానంలో 23 మంది సైనికులు, ఆరుగురు సిబ్బంది ఉండగా.. వారందరూ మృతిచెందారని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. సాంకేతిక సమస్య కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉంటుందని ప్రాథమిక అంచనా వేసింది. విమానంపై దాడి జరిగింది అనడానికి ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేసింది. ప్రమాదానికి గల కారణాలు తెలుసుకునేందుకు దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపింది. ప్రమాదానికి గురైన ఆంటోనోవ్ ఎన్- 26 విమానాలను 1960 చివరలో ప్రవేశపెట్టారు. వీటని సైనిక అవసరాలతో పాటు సరుకు రవాణాకు ఉపయోగిస్తుంటారు. అయితే ఈ మోడల్‌కు చెందిన విమానాలు గత కొన్నేళ్లుగా ప్రమాదాలకు గురవుతున్నాయి. ఇదే ఏడాది దక్షిణ సూడాన్‌లో జరిగిన ప్రమాదంలో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. 2022లో ఉక్రెయిన్‌లో జరిగిన ప్రమాదంలో ఒకరు మృతిచెందగా.. 2020లో శిక్షణ విమానం కూలి 20 మంది మరణించారు.

## అడుగంటుతున్న జూరాల ప్రాజెక్ట్

-మొదటిపేజీ తరువాయి

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు ప్రాణాధారమైన జూరాల ప్రాజెక్టు ప్రస్తుతం డెడ్ స్టోరేజీకి చేరుకోవడంతో పాలమూరు రైతాంగం ఆందోళన చెందుతోంది. దీంతో సాగునీటితో పాటు, తాగునీటి కష్టాలు తప్పేలా లేవు. ఎండలు ముదురుతున్న కొద్దీ ప్రాజెక్టులో నీటి మట్టం అట్టడుగుకు పడిపోవడంతో కోయిల్ సాగర్ లిఫ్ట్ మోటార్లకు నీరు అందడం లేదు. దీని ప్రభావం కోయిల్ సాగర్ చివరి ఆయకట్టుపై తీవ్రంగా పడుతోంది, సాగునీరు అందక చేతికి వచ్చిన పంటలు ఎండిపోయే స్థితికి చేరుకోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో కోయిల్ సాగర్ ఆయకట్టును ఆదుకోవడానికి తక్షణమే నీటిని విడుదల చేయాలని స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని, సంబంధిత మంత్రిని కోరారు. మరోవైపు, రాష్ట్రంలో నెలకొన్న ఈ సాగునీటి సంక్షోభాన్ని పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టింది. నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి జూరాలకు నీటిని విడుదల చేయించేందుకు ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగానే నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తో ఫోన్ లో మాట్లాడి, జూరాలకు కనీసం 5 టీఎంసీల నీటిని తక్షణమే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. కేవలం ఫోన్ సంప్రదింపులకే పరిమితం కాకుండా, ఈ సమస్య పరిష్కారం కోసం పాలమూరు జిల్లాకు చెందిన మంత్రులు , ఎమ్మెల్యేల బృందం మరో వారం రోజుల్లో బెంగళూరు వెళ్లి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను నేరుగా కలవాలని నిర్ణయించుకుంది. కర్ణాటక ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నీటిని విడుదల చేస్తేనే ఎండిపోతున్న పంటలకు ప్రాణం పోసే అవకాశం ఉంటుంది.

## జిఎస్టీ వసూళ్లలో 8.8 శాతం వృద్ధి

-మొదటిపేజీ తరువాయి

దేశంలో జిఎస్టీ వసూళ్లు నెలనెలా భారీగా వసూలు అవుతున్నాయి. దీంతో కేంద్రానికి భారీగా ఆదాయం సమకూరుతోంది. దేశంలో స్థూల వస్తు, సేవల పన్ను వసూళ్లు భారీగా నమోదయ్యాయి. మార్చి నెలకు గానూ 8.8 శాతం వృద్ధితో రూ.2 లక్షల కోట్ల మేర వసూళ్లు నమోదయ్యాయి. దేశీయంగా విక్రయాలు పెరగడం, దిగుమతుల కారణంగా పన్ను వసూళ్లు ఈస్థాయిలో పెరిగినట్లు ప్రభుత్వ గణాంకాలను బట్టి తెలుస్తోంది. గతేడాది మార్చిలో జీఎస్టీ వసూళ్లు రూ.1.83 లక్షలుగా నమోదయ్యాయి. దేశీయంగా విక్రయాల ద్వారా 5.8 శాతం వృద్ధితో రూ.1.46 లక్షల కోట్ల మేర జీఎస్టీ ఆదాయం సమకూరగా.. దిగుమతుల రూపంలో 17.8 శాతం వృద్ధితో రూ.53,861 కోట్ల వసూళ్లు నమోదయ్యాయి. రిఫండ్ల సర్దుబాటు అనంతరం నికరంగా జీఎస్టీ వసూళ్లు రూ.1.78 లక్షల కోట్లుగా నమోదైనట్లు కేంద్రం వెల్లడించింది. 2025-26 ఆర్థిక సంవత్సరం మొత్తానికి 8.3 శాతం వృద్ధితో జీఎస్టీ వసూళ్లు రూ.22.27 లక్షల కోట్లుగా నమోదైనట్లు కేంద్రం వెల్లడించింది.

# యుద్ధం ముగింపునకు సిద్ధమే

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారని ఇరాన్ అధ్యక్ష కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. యుద్ధం ముగించాలంటే తాము విధించిన షరతులకు అంగీకరించాలని ఇరాన్ అధ్యక్షుడు పేర్కొన్నారు. ముఖ్యంగా భవిష్యత్తులో ఇలాంటి దాడులు పునరావృతం కావనే బలమైన హామీ ఇవ్వాలన్నారు. అప్పుడు ఈ యుద్ధం ముగించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ఇరాన్ అధ్యక్షుడితో జరిగిన సంభాషణ తర్వాత ఆంటోనియో కోస్టా సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. పశ్చిమాసియాలో ప్రస్తుత పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా ఉందని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. పరిస్థితిని చక్కదిద్దేందుకు గల్ఫ్ దేశాలపై ఇరాన్ ప్రతీకార దాడులను తగ్గించుకోవాలని కోరారు. దౌత్య మార్గాలతో సమస్యను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవడం గురించి ప్రస్తావించారు. అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్ నుంచి తనకు నేరుగా సందేశాలు అందుతున్నాయని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ పేర్కొన్నారు. అయితే, ఆ దేశంతో చర్చలు జరుపుతున్నామనేది దాని ఉద్దేశం కాదన్నారు. మీడియాతో మాట్లాడుతూ.. కొన్ని సందేశాలు మధ్యవర్తుల ద్వారా కూడా వచ్చాయన్నారు. యూఎస్‌తో తాము ఎలాంటి అధికారిక చర్చలు జరపడం లేదని.. ఆ దేశం చేసిన ప్రతిపాదనలపై తాము ఇంకా స్పందించలేదని వెల్లడించారు. కాల్పుల విరమణకు తాము అంగీకరించమని.. యుద్ధం ముగింపును మాత్రమే తాము కోరుకుంటున్నామని అరాగ్చీ స్పష్టం చేశారు.

# కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు తీపి కబురు

-మొదటిపేజీ తరువాయి

ఇక పై ఏప్రిల్ నెల నుంచి ఈ ఉద్యోగులందరికీ నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లోనే జీతాలు జమ చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. సాధారణంగా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా వేతనాలు అందుతుంటాయి. దీనివల్ల కమిషన్ల పేరిట కొంత మొత్తం కట్ అవ్వడమే కాకుండా, నెలల తరబడి జీతాలు రాక కార్మికులు ఇబ్బందులు పడేవారు. తాజా నిర్ణయంతో మున్సిపాలిటీలు, గురుకులాలు, విద్యా సంస్థలు, ఆరోగ్య శాఖ , మైనార్టీ సంక్షేమ శాఖల్లో పనిచేసే వేలాది మందికి లబ్ది చేకూరనుంది. నేరుగా ఖాతాల్లో జమ కావడం వల్ల పారదర్శకత పెరుగుతుంది. ప్రభుత్వ శాశ్వత ఉద్యోగులకు ప్రస్తుతం ఏ విధంగానైతే 'ఇంటిగ్రేటెడ్ నాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్' ద్వారా జీతాలు అందుతున్నాయో, అదే విధానాన్ని కాంట్రాక్ట్ సిబ్బందికి కూడా వర్తింపజేస్తున్నారు. దీని కోసం ఇప్పటికే అన్ని జిల్లాల అధికారులు సిబ్బంది ఆధార్ కార్డులను వారి బ్యాంక్ ఖాతాలతో అనుసంధానం చేసే ప్రక్రియను పూర్తి చేశారు. ఉన్నతాధికారులకు ఇందుకు సంబంధించిన డేటాను కూడా పంపడం జరిగింది. ముఖ్యంగా మున్సిపాలిటీల్లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు, టెక్నికల్ వర్కర్లు గతంలో అనేక కష్టాలు పడేవారు. స్థానిక పన్నులు వసూలైతేనే జీతాలు ఇస్తామనే నిబంధనలతో అధికారులు వారి పై ఒత్తిడి తెచ్చేవారు. టార్గెట్ పూర్తికాకపోతే నెలల తరబడి వేతనాలు ఆగిపోయేవి. దీంతో కార్మికులు తమ నిత్యవసరాల కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అప్పులపాల య్యేవారు. ఇప్పుడు ప్రభుత్వం నేరుగా నిధులు విడుదల చేయనుండటంతో, పన్నుల వసూళ్లతో సంబంధం లేకుండా ప్రతి నెలా ఒకటో తేదీనే జీతం వచ్చే అవకాశం ఏర్పడింది.

# మంత్రి పొంగులేటి అక్రమాల పై హౌజ్ కమిటీ కోరాం

-మొదటిపేజీ తరువాయి

మంత్రిని సీఐడీ అధికారులు ప్రశ్నించే అవకాశం ఉంటుందా అని పాడి కౌశిక్ రెడ్డి అడిగారు. అందుకే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశామని తెలిపారు. అయితే దానం నాగేందర్; కడియం శ్రీహరితో ముఖ్యమంత్రి మాట్లాడించారని చెప్పారు. దానం నాగేందర్ నోటికొచ్చినట్లు మాట్లాడి బెదిరించారని తెలిపారు. అన్నం పెట్టిన కేసీఆర్ గురించి కడియం శ్రీహరి తప్పుగా మాట్లాడారని పాడి కౌశిక్ రెడ్డి మండిపడ్డారు. కడియం శ్రీహరికి కేసీఆర్ ఏం తక్కువ చేశారని ప్రశ్నించారు. సిట్టింగ్‌ను కాదని కడియం శ్రీహరికి కేసీఆర్ టికెట్ ఇచ్చారని గుర్తుచేశారు. అందుకే నువ్వు ఏ పార్టీలో ఉన్నావని కడియం శ్రీహరిని అడిగామని తెలిపారు. తనతోపాటు బీఆర్ఎస్ సభ్యులందరూ అడిగారని,ఇది తప్పా అని నిలదీశారు. కాంగ్రెస్ వాళ్ల దగ్గర ఎందుకు కూర్చున్నావని ప్రశ్నించాం.. అది తప్పా అని ప్రశ్నించారు. నువ్వు ఏ పార్టీ పక్షాన మాట్లాడుతున్నావని కడియం శ్రీహరిని అడిగామన్నారు. కానీ కాంగ్రెస్ ఎమ్మెల్యే అందరూ నన్ను టార్గెట్ చేశారని పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రజల పక్షాన నిలబడినందుకు తనను టార్గెట్ చేశారని అన్నారు. నిరుద్యోగుల పక్షాన ఉద్యోగాలు అడిగినందుకు టార్గెట్ చేస్తున్నావా అని ప్రశ్నించారు. పెన్షన్లు ఎందుకు పెంచలేదని ప్రశ్నిస్తే టార్గెట్ చేస్తున్నావా అని నిలదీశారు. ప్రజల కోసం పోరాడుతున్నందుకే తన గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఎథిక్స్ కమిటీకి కాంగ్రెస్ నేతల తిట్లు కనిపించవా అని ప్రశ్నించారు. దానం తిట్లు ఎథిక్స్ కమిటీకి రావా అని అడిగారు. అసెంబ్లీలో కాంగ్రెస్ నేతలు మాట్లాడిన బూతులు అందరూ చూశారని తెలిపారు. కడియం శ్రీహరి బీఆర్ఎస్‌లో ఉంటే కేసీఆర్, హరీశ్‌రావును ఎందుకు విమర్శించారని ప్రశ్నించారు. హామీలపై మేం ప్రశ్నిస్తే మమ్మల్ని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టార్గెట్ చేశారని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా ప్రజల కోసం పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అవినీతిని బయటపెడితే ప్రభుత్వం స్పందించడం లేదని కోరుట్ల ఎమ్మెల్యే కల్వంకుట్ల సంజయ్ మండిపడ్డారు. మైనింగ్‌పై జరుగుతున్న అవినీతిపై హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. సభాసంఘం వేయాలని అసెంబ్లీలో బీఆర్ఎస్ డిమాండ్ చేసిందని గుర్తుచేశారు. ఎమ్మెల్యే సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. నిజమైన నాయకులంటే పార్టీ లైన్‌లో ఉండాలి.. కానీ పార్టీ మారిన మనిషిని మీ భుజాల మీద ఎత్తుకుంటున్నారని మండిపడ్డారు.. తోటి శాసనసభ్యుడిని తిట్టేందుకు మంత్రులకు మైక్‌లు ఇచ్చారని అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో మంత్రులు ఒక్కరైనా సబ్జెక్ట్ మాట్లాడారా అని ప్రశ్నించారు. స్వర్ణకారుల కష్టాల గురించి ఒక్కరైనా మాట్లాడారా అని అడిగారు. అవినీతి మంత్రిని, పార్టీ మారిన వ్యక్తిని వెనుకేసుకొచ్చారని తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అయితే మా వెనుకాల కూర్చోవాలి కదా అని ప్రశ్నించారు. కడియం శ్రీహరి వంటి నాయకుడి మీరు వెనుకేసుకొస్తారా అని కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కడియం శ్రీహరి ఏ పార్టీ అని మేం తప్పకుండా అడుగుతామని తెలిపారు. తొలిసారి అసెంబ్లీకి వచ్చిన ఎమ్మెల్యేలు రాజ్యాంగ విలువలు కాపాడాలని సూచించారు. అసెంబ్లీలో చర్చ చూసి పిల్లలు నవ్వుకుంటున్నారని అన్నారు. సభలో పాలసీల గురించి మాట్లాడుతున్నామా? అని అడిగారు. మనం చర్చించాల్సింది ప్రజల సమస్యల గురించి మాత్రమే అని స్పష్టం చేశారు.

# రేషన్ కార్డుల తొలగింపు దుర్మార్గపు చర్య

-మొదటిపేజీ తరువాయి

పేదలకు అన్యాయం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆగ్రహించారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేదని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని కవిత విమర్శించారు. 5 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పుకుంటూ.. మరోవైపు 15 లక్షల కార్డులు తొలగించే ప్రయత్నం జరుగుతోందని సంచలన ఆరోపణలు చేశారు. ఐటీ రిటర్న్ ఫైల్ చేయడం, ప్రైవేట్ ఉద్యోగాలు చేయడం వంటి కారణాలతో కార్డులు తీసేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు ఉపయోగపడే రేషన్ కార్డుల విషయంలో ఇలాంటి చర్యలు మానుకోవాలని హితవుపలికారు. కొండగట్టు చలువ పందిళ్ల ప్రమాదంపైనా కవిత స్పందించారు. పనుల్లో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు. కొండగట్టు అంజన్న ఆలయంలో చలువ పందిళ్లు కూలి 15 మంది గాయపడడంపై విచారం వ్యక్తం చేశారు. హనుమాన్ చిన్న జయంతి వేడుకల కోసం నాసిరకం పందిళ్లు వేయడంతోనే ప్రమాదం జరిగిందని కవిత ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఉత్సవాల సమయంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆగ్రహించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. గాయపడిన భక్తులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలన్నారు. ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## హైదరాబాద్‌లో 'హైడ్రా' కొరడా.. రూ.100 కోట్ల ప్రభుత్వ భూమికి విముక్తి

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్‌లో ప్రభుత్వ భూముల పరిరక్షణకు ఏర్పాటు చేసిన 'హైడ్రా' మరో భారీ ఆపరేషన్ చేపట్టింది. రాజేంద్రనగర్ మండలం శాస్త్రిపురంలో ఆటస్థలం కోసం కేటాయించిన ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన ఐదు భవనాలను ఇవాళ కూల్చివేసింది. భారీ భద్రత నడుమ ఈ కూల్చివేత ప్రక్రియను పూర్తిచేశారు. స్వాధీనం చేసుకున్న ఈ భూమి విలువ సుమారు రూ.100 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. వివరాల్లోకి వెళితే... హుడా (హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) ఆమోదించిన 188 ఎకరాల లేఅవుట్‌లో 6,500 చదరపు గజాల స్థలాన్ని ఆటస్థలం కోసం కేటాయించారు. అయితే, కొందరు వ్యక్తులు ఈ భూమిని కబ్జా చేసి, నకిలీ నోటరీ పత్రాలతో ఇతరులకు ప్లాట్లుగా విక్రయించారు. ఈ స్థలంలో నిర్మాణంలో ఉన్న ఐదు +3 భవనాలతో పాటు మరో రెండు చిన్న నిర్మాణాలను కూడా హైడ్రా బృందాలు నేలమట్టం చేశాయి. అయితే, మరో రెండు భవనాల్లో కొన్ని కుటుంబాలు నివసిస్తుండటంతో మానవతా దృక్పథంతో వాటిని కూల్చివేయలేదు. గతంలో జీహెచ్ఎంసీ అధికారులు ఈ కబ్జాదారులకు నోటీసులు జారీ చేసినా వారు పట్టించుకోలేదు. స్థానికుల నుంచి అందిన ఫిర్యాదులతో హైడ్రా, జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, కబ్జాలను నిర్ధారించుకున్న తర్వాత ఈ చర్యలు చేపట్టారు. చెరువులు, పార్కులు, ప్రభుత్వ భూములను కాపాడేందుకు 2024లో తెలంగాణ ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసింది. ఇప్పటివరకు రూ.60,000 కోట్ల విలువైన 1,045 ఎకరాల ప్రభుత్వ భూములు, జలవనరులను తిరిగి స్వాధీనం చేసుకున్నామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. గతేడాది అక్టోబర్‌లో బంజారాహిల్స్‌లో రూ.750 కోట్ల విలువైన ఐదెకరాల ప్రభుత్వ భూమిని కూడా హైడ్రా స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే.

## రెండు నెలలకు సరిపడా ముడి చమురు నిల్వలు

-మొదటిపేజీ తరువాయి

రాబోయే రెండు నెలలకు సరిపడా ముడి చమురు నిల్వలు దేశంలో ఉన్నాయని పెట్రోలియం శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ బుధవారంనాడు తెలిపారు. రిఫైనరీలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయని, రిటైల్ అవుట్‌లెట్‌లలో ఇంధనం అందుబాటులో ఉందని, ఎలాంటి ఇంధన కొరత లేదని చెప్పారు. అంతర్జాతీయ ధరల ట్రెండ్‌ను ప్రస్తావిస్తూ, రెండు నెలల క్రితం వరకూ బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 70 డాలర్లు ఉండగా, అది ఇప్పుడు 100 డాలర్లు దాటిందని చెప్పారు. ధరల్లో పెరుగుదల ఉన్నప్పటికీ దేశీయ వినియోగదారులకు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచలేదని తెలిపారు. 2022 ఏప్రిల్ 6 నుంచి పెట్రోల్, డీజిల్ ధరలు పెంచలేదని, 2024 మార్చిలో ధరలు రూ.2 చొప్పున తగ్గించామని,ఇప్పటికీ అదే అమల్లో ఉందని వివరించారు. అంతర్జాతీయ ధరల్లో అస్థిరత నుంచి దేశీయ వినియోగదారుల పరిరక్షణకు భారత ప్రభుత్వం ఎక్సైజ్ డ్యూటీ తగ్గించిందని, తద్వారా ధరల్లో ఎలాంటి పెరుగుదల లేకుండా చర్యలు తీసుకుందని చెప్పారు. దేశీయ మార్కెట్‌లో ఏటీఎఫ్, డీజిల్ లభ్యత కోసం ఎగుమతుల పై సుంకం విధించినట్టు చెప్పారు. పెట్రోల్, డీజిల్ తగినంతగా అందుబాటు లో ఉన్నాయని, ఎవరూ ఆందోళన చెందవద్దని, ప్యానిక్ కొనుగోళ్లకు పాల్పడవద్దని కోరారు. గృహావసరాలు,సీఎన్‌జీ ట్రాన్స్‌పోర్ట్‌కు 100శాతం సరఫరాకు భరోసా ఇచ్చారు. విస్తరణ ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయని అన్నారు. మార్చిలో 3,25,000 కనెక్షన్లకు నేచురల్ గ్యాస్ సరఫరా చేశామని, 2,85,000 కొత్త కనెక్షన్లు ఇచ్చామని, 3,50,000 కొత్త వినియోగదారులు కనెక్షన్ కోసం రిజిస్టర్ చేసుకున్నారని చెప్పారు. ఎల్పీజీకి సంబంధించి 60 శాతం దిగుమతులపై మనం ఆధారపడి ఉన్నామని చెప్పారు. అంతర్జాతీయంగా ఎల్పీజీ ధరలు 522 డాలర్ల నుంచి 780 డాలర్లకు పెరిగిందన్నారు. అయినప్పటికీ డొమెస్టిక్ వినియోగదారుల ఎల్‌పీజీ సిలెండర్ల ధరలను పెంచలేదని చెప్పారు. ధరల్లో పెరుగుదల వల్ల తలెత్తిన నష్టాన్ని తట్టుకునేందుకు ఆయిల్ కంపెనీల కు ప్రభుత్వం సపోర్ట్ అందిస్తోందన్నారు. 2023లో ఓఎంసీలకు రూ.22,000 కోట్లు కేటాయించగా, 2025-26లో సుమారు రూ.30,000 కోట్లకు ఆమోదం తెలిపామని చెప్పారు.

# ఏప్రిల్ 15 లోపు హెచ్.ఎల్.బీ బ్లాక్ నిర్ధారణ పూర్తి

**-జనగణన 2027 పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 01 ( తెలంగాణ పత్రిక )





జనగణన 2027 కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 15 లోపు హెచ్.ఎల్.బీ బ్లాక్ నిర్ధారణ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బుధవారం జనగణన 2027 పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, జనగణన 2027 రెండు దశలలో జరుగుతుందని, ప్రస్తుత సంవత్సరం హౌజ్ లిస్టింగ్ కార్యక్రమం మే 10 నుంచి ప్రారంభం అవుతుందని, ప్రతి ఇంటికి సంబంధించి 35 ప్రశ్నల వివరాలు నెల రోజుల వ్యవధిలో సేకరించాలని కలెక్టర్ తెలిపారు. ఫిబ్రవరి 2027 లో హౌస్ లిస్టింగ్ ప్రకారం జనాభా వివరాల సేకరణ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి 300 ఇండ్లు/800 జనాభా ఒక బ్లాక్ గా (హెచ్.ఎల్.బీ) నిర్దేశించి జనాభా లెక్కల చేసేందుకు బృందాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఫీల్డ్ సర్వే సమయంలో మనం వేసుకునే అంచనా కంటే ఎక్కువ ఇండ్లు ఉండే అవకాశం ఉన్నందున 15 శాతం అధికంగా ఎన్యుమరేటర్లు నియామకం చేపట్టాలన్నారు. పట్టణ ప్రాంతాలలో హెచ్.ఎల్.బీ లు మరింత పెరిగే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డుల వారీగా ఏర్పాటు చేయనున్న హెచ్.ఎల్.బీ. పేపర్ మీద రిపోర్ట్ సిద్దం చేసుకొని ఆన్ లైన్ నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి హెచ్.ఎల్.బీ పరిధిలో ఉన్న ఇండ్లు, ఆలయాలు, ప్రార్థనా మందిరాలు, ఆట స్థలాలు, ఆసుపత్రులు ఏం ఉన్నాయో సరిగ్గా ప్లాన్ సిద్ధం చేసుకోవాలన్నారు. హెచ్.ఎల్.బీ ప్రక్రియ ఎంత పకడ్బందీగా చేసుకోగలిగితే రాబోయే 1.5 సంవత్సరాల కాలం పాటు జనాభా లెక్కల కార్యక్రమం అంత ప్రశాంతంగా నిర్వహించుకునే అవకాశం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. హెచ్.ఎల్.బీ విభజన రాబోయే 10 రోజులలో తహసిల్దారులు స్థానిక పంచాయతీ కార్యదర్శి మున్సిపల్ కమిషనర్లు సహకారంతో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 200 నుంచి 300 ఇండ్లు ఉన్న చిన్న చిన్న గ్రామ పంచాయతీలు, వార్డుల హెచ్.ఎల్.బీ ఆన్ లైన్ ఎంట్రీ చేయాలని కలెక్టర్ సూచించారు. ఏప్రిల్ 15 లోపు తుది హెచ్.ఎల్.బీ నిర్ధారణ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. హెచ్.ఎల్.బీ ఆన్ లైన్ ఎంట్రీ సమయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. జనగణన 2027 కార్యక్రమం చాలా ముఖ్యమైన అంశమని, దీనిని ఎట్టి పరిస్థితులలో నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. హౌస్ లిస్టింగ్ నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా 1400 ఎన్యుమరేటర్లు అవసరం ఉంటుందని అంచనా వేశామని, ప్రతి గ్రామం మున్సిపాలిటీ పరిధిలో ఎంతమంది ఎన్యుమరేటర్ అవసరం ఉన్నారో వివరాలు అందించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డిఓ లు బి. గంగయ్య, సురేష్ , ఎంపీడీవోలు, తహసిల్దారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్ లను వెనక్కి తీసుకునేవరకు ఉద్యమిస్తాం

**-బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలి.**
**-కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి.**
**-సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు డిమాండ్.**

తెలంగాణ పత్రిక దమ్మపేట ఏప్రిల్ 1




దమ్మపేట: బిజెపి ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను వెనక్కి తీసుకునే వరకు ఉద్యమిస్తామని సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బ్లాక్ డే సందర్భంగా దమ్మపేట రహదారిపై ప్లకార్డులతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రములోని బిజెపి ప్రభుత్వం అధికారాల్లోకి వచ్చిన తర్వాత కార్మికుల పట్ల నిరంకుశ వైఖరిని అవలంబిస్తుందని అన్నారు. ఏళ్లుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ చట్టాలను తీసుకొచ్చి కార్మిక హక్కులను కాలరాస్తుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు అయ్యేవరకు శ్రామిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. నాలుగు లేబర్ కోడ్ లు కార్మికులకు శాపం మారాయని కార్మిక హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోట్లను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల పట్ల బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న నిరంకుశ విధానాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రజిని సంధ్య కార్తీక్ ఈశ్వరమ్మ రమణ తదితరులు పాల్గొన్నారు.

# మీ పిల్లలకు కూడా ఇలానే భోజనం పెడతారా









**-పాఠశాలలో జిల్లా కలెక్టర్ అంకిత్ ఆగ్రహం**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 1

దమ్మపేట మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం విస్తృత పర్యటన నిర్వహిస్తూ తహసీల్దార్ కార్యాలయం, పలు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న సేవలు, విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, ముఖ్యంగా మధ్యాహ్న భోజన నాణ్యతపై సమగ్రంగా ఆరా తీశారు. మొదటగా దమ్మపేట తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్, కార్యాలయంలోని అన్ని విభాగాలను తనిఖీ చేసి, దరఖాస్తుల పరిష్కార విధానంపై అధికారులను ప్రశ్నించారు. వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడి, కుల ధృవీకరణ, ఆదాయ, నివాస ధృవీకరణ, రేషన్ కార్డుల వంటి దరఖాస్తుల పురోగతిని తెలుసుకున్నారు. దరఖాస్తులను నిర్ణీత గడువులోనే పరిష్కరించాలని స్పష్టం చేశారు. "మీ సేవ" ద్వారా చెల్లించవలసిన రుసుముల వివరాలను కార్యాలయంలో స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. భూ సమస్యలు, సర్టిఫికెట్ల జారీ వంటి అంశాలు మండల స్థాయిలోనే పరిష్కారం కావాల్సి ఉండగా, ప్రజలు ప్రజావాణి కార్యక్రమానికి ఎందుకు దూర ప్రాంతాల నుంచి రావాల్సి వస్తోందని తహసీల్దార్‌ను ప్రశ్నించారు. సమస్యలను స్థానికంగానే త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రికార్డు రూమ్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో సమావేశమై, విద్యుత్, మిషన్ భగీరథ, ఇరిగేషన్, వ్యవసాయం, పోలీస్ శాఖల పనితీరును సమీక్షించారు. గ్రామసభల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లు చేయాలని, వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం దమ్మపేట తెలంగాణ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలను పరిశీలించిన కలెక్టర్, ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న భోజనాన్ని నేరుగా పరిశీలించారు. మెనూ ప్రకారం ఆ రోజు చికెన్ బగారా రైస్ అందించాల్సి ఉండగా, అది అందుబాటులో లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్, మెనూ పాటించకపోవడం పై సంబంధిత సిబ్బందిని ప్రశ్నించారు. విద్యార్థులకు అందించవలసిన ఆహారాన్ని ఎందుకు ప్రదర్శించడం లేదని వెంటనే ప్రదర్శించాలని ఆదేశించారు. విద్యార్థులకు వడ్డించడానికి సిద్ధంగా ఉన్న ఆహారాన్ని స్వయంగా రుచి చూసిన కలెక్టర్, ఆహార నాణ్యతపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "మీ పిల్లలకు కూడా ఇలానే భోజనం పెడతారా?" అని ప్రశ్నిస్తూ వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మిల్మేకర్ కూర సరిగా నువ్వు ఉడక పోవడం , రుచి, నాణ్యత లోపించడం పట్ల అసహనం వ్యక్తం చేస్తూ, విద్యార్థులకు పోషక విలువలు కలిగిన నాణ్యమైన ఆహారం అందించాలని, భవిష్యత్తులో నిర్లక్ష్యం పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు చేతులు శుభ్రం చేసుకునే ప్రదేశంలో కుళాయిలకు ట్యాప్‌లు లేకపోవడంతో నీరు వృథాగా పోతున్న పరిస్థితిని గమనించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం మందలపల్లి క్రాస్ రోడ్డు వద్ద గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలను పరిశీలించిన కలెక్టర్, అక్కడ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందుతున్నందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడి భోజన నాణ్యత, సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. స్టోర్ రూమ్‌ను పరిశీలించి కూరగాయలు, ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. వంటశాలలో గ్యాస్ సిలిండర్ల నిల్వలు, భద్రతా చర్యలపై ఆరా తీసి, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం, అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో తహసీల్దార్ రామ్ నరేష్, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఎంఈఓ జగదీష్, ఉపాధ్యాయురాలు స్టెల్లా, వార్డెన్ దుర్గ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అంగనవాడి కేంద్రం తనిఖీ

**-గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ**

కొత్తగూడెం, ఏప్రిల్ 1:( తెలంగాణ పత్రిక)



పంజాబ్ గడ్డ 18వ డివిజన్‌లోని అంగనవాడి 7వ కేంద్రాన్ని 18వ డివిజన్ కార్పొరేటర్ కంచర్ల హిమాశ్రీ సందర్శించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు గుడ్లు, బాలామృతం పంపిణీ చేసి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. అనంతరం చిన్నారులకు వండుతున్న అన్నం, సాంబార్ నాణ్యతను పరిశీలించారు. పిల్లలకు రుచికరంగా, పోషక విలువలతో కూడిన పప్పు వడ్డించాలని అంగనవాడి సిబ్బందికి సూచించారు. పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన ఆహారం అందించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అంగనవాడి కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు మెరుగైన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ కంచర్ల హిమాశ్రీ పేర్కొన్నారు.

## పేదవాడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం



తెలంగాణ పత్రిక/దమ్మపేట (ఏప్రిల్ 01)

అంకంపాలెంలో పొట్ట రాముడు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంకంపాలెం సర్పంచ్ మోకాళ్ళ గురుమూర్తి నిరుపేదలైన అర్హులందరికీ ఇందిరమ్మ ఇంటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నాణ్యమైన రీతిలో పూర్తి నిర్మాణం చేపట్టి సొంత ఇంటి కలను సాకారం చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని తెలియజేశారు. దమ్మపేట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాక రమేష్ మాట్లాడుతూ లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ విషయంలో నాణ్యమైన రీతిలో లబ్ధిదారులకు బిల్లులు అందిస్తూ పేదవాడి ఇంటి కల నెరవేర్చడానికి ఇందిరమ్మ ప్రభుత్వం ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షులు వాడే వెంకటరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి నిరుపేద లైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏడో వార్డు సభ్యురాలు కాకా సీత, పంచాయతీ సెక్రటరీ పృథ్వి, తాపీ మేస్త్రీ కాక శ్రీను, ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో బాలామృతం పంపిణి


మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01,(తెలంగాణ పత్రిక)



మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 38 వ డివిజన్ సున్నంబట్టి వాడ లోగల అంగన్వాడీ కేంద్రం 4 లో చిన్నారులకు బాలామృతం ను కార్పొరేటర్ పూదరి విజయరాణి తిరుపతి పంపిణి చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ విజయరాణి తిరుపతి మాట్లాడుతూ ఏడు నెలల నుండీ మూడు సంవత్సరాల పిల్లలకు బాలామృతం, కోడిగుడ్లు పంపిణి చేయడం వల్ల ఆరోగ్యంవంతంగా ఉంటారని అన్నారు.అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అందించే పౌష్టికాహారం ఎంతో శ్రేష్ఠమైనదని పేర్కొన్నారు. ప్రతినెల ఒకటవ తేదీన విలేజ్ హెల్త్ సానిటేషన్ మరియు న్యూట్రిషియన్ డే మొదటి రోజు లో భాగంగా పిల్లలందరి బరువు, ఎత్తు తప్పనిసరిగా తీయించు కోవాలన్నారు. మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలని అంగన్వాడి కేంద్రానికి పంపించాలని తల్లులందరికీ తెలియజేశారు.ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ జ్యోతి, అంగన్వాడి టీచర్, హెల్పర్, తల్లులు, పిల్లలు హాజరయ్యారు.

## దళిత రిపోర్టర్ ను చంపేస్తాను అంటున్న వర్నిసాక్షి రిపోర్టర్. నరేందర్

తెలంగాణ పత్రిక. బోధన్. ఏప్రిల్. 1



వర్ని సాక్షి రిపోర్టర్ నరేందర్ సాక్షి దినపత్రిక ధీమా చూసుకొని ఒక దళిత రిపోర్టర్ పై చంపేస్తా అంటూ " గుద్ద మీద తంతా అంటూ"... చాలా అసభ్యకరమైన మాటలతో రిపోర్టర్ పై దూషించి మానసిక బాధను కలగజేసి మనోభావాలను దెబ్బతీశాడు. ఈరోజు సాక్షి రిపోర్టర్ నరేందర్ పై వర్ని రక్షకభట నిలయంలో ఎస్ ఐ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది.వర్ని సాక్షి రిపోర్టర్ నరేంద్ర పై తగు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధిత రిపోర్టరు కోరుతున్నాడు. వర్ని సాక్షి రిపోర్టర్ నరేందర్ మాట్లాడిన తిట్టిన మాటలు జత చేస్తున్నాను.

## కామారెడ్డిజిల్లాలో 30 పోలీస్ యాక్ట్ అమలు

**-కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**

కామారెడ్డి, ఏప్రిల్ 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)



కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (ఏప్రిల్ 1వ తేది నుండి 30 వరకు) జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. ప్రజాధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపినారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి



మాడుగులపల్లి/నల్గొండ/ఏప్రిల్ 1:(తెలంగాణ పత్రిక)

కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిన నాలుగు లేబర్ కొడ్లను వెంటనే రద్దు చేయాలి. కంభంపాటి పరుష రాములు సీఐటీయూ మండల కన్వీనర్ మాడుగులపల్లి మండలంలోని కొత్తగూడెం గోదాం లోని హమాలీల ఆధ్వర్యంలో ఈ రోజు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు రద్దుచేయాలని నిరసన తెలియజేస్తారు ఈ సంధర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ ఖమ్మంపాటి పరుష రాములు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల పొట్ట కొట్టే విధంగా ఉన్నాయని అన్నారు. 8గంటల పని దినాన్ని మారుస్తూ 12 గంటల పని దినం పెంచుటకై ప్రయత్నం చేస్తున్నది కావున ఈ చట్టాలను రద్దు చేయాలని చెప్పి సిఐటియు ఆధ్వర్యంలో ఈరోజు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు శ్రీనివాస్, హమాలి సంఘం అధ్యక్ష కార్యదర్శులు బాలయ్య, నరేష్, జానయ్య, చిరంజీవి సైదులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కులకు ముప్పు: లేబర్ కోడ్ల అమలుకు వ్యతిరేకంగా కలెక్టరేట్ వద్ద బ్లాక్ డే నిరసన

కొత్తగూడెం, ఏప్రిల్ 1 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):



కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని నిర్ణయించిన నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల హక్కులను హరించే విధంగా ఉన్నాయని కార్మిక సంఘాల నాయకులు తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ కోడ్లను అమలు చేయవద్దని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు బ్లాక్ డేగా పాటిస్తూ, జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట జేఏసీ ఆధ్వర్యంలో కార్మిక సంఘాలు నిరసన కార్యక్రమం నిర్వహించాయి. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ, ఐఎఫ్టీయూ, సిఐటీయూ, ఏఐటీయూసీ, టీయూసీఐ సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎస్.ఏ. జలీల్, జే. సీతారామయ్య, కంచర్ల జమలయ్య, దొడ్డా రవికుమార్, షేక్ యాకుబ్ షావలి మాట్లాడుతూ, కార్మికుల దీర్ఘకాల పోరాటాల ద్వారా సాధించిన 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్మిక వర్గానికి ఎటువంటి మేలు చేయవని అన్నారు. యూనియన్ ఏర్పాటు హక్కు, కనీస వేతనాలు, సమ్మె హక్కులను పరిమితం చేసేలా ఈ కోడ్లు ఉన్నాయని విమర్శించారు. ఎనిమిది గంటల పని విధానాన్ని పెంచే అవకాశం ఉందని, కార్మికులకు భద్రతా హామీలు తగ్గిపోతాయని, మహిళలను రాత్రి పనులకు వినియోగించే పరిస్థితులు ఏర్పడతాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక అధికారుల పాత్రను బలహీనపరిచేలా కూడా ఈ కోడ్లు ఉన్నాయని ఆరోపించారు. కొద్ది మంది కార్పొరేట్లకు లాభం చేకూర్చే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని, కోట్లాది కార్మికుల జీవనోపాధిని ప్రమాదంలోకి నెట్టే చర్యలని వారు పేర్కొన్నారు. తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్ వంటి కొన్ని రాష్ట్రాలు ఇప్పటికే ఈ కోడ్లను అమలు చేయబోమని ప్రకటించిన నేపథ్యంలో, తెలంగాణ ప్రభుత్వం కూడా ఇదే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో త్యాగరాజన్, కాయల నాగభూషణం, పితాంబరం, గౌని నాగేశ్వరరావు, ఎన్. సంజీవ్, మల్లికార్జునరావు, భూక్య రమేష్, కే. సత్య, తులసిరామ్, మధుసూదన్ రెడ్డి, సతీష్, వెంకన్న, ఎం. రాజు, ఎం. వెంకటేశ్వర్లు, రాజేశ్వరి, శిరీష, పద్మ, వాణి, క్రాంతి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# 15న ర్యాలీ సదస్సును జయప్రదం చేయండి

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 1



అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకెఎంకెఎస్) జిల్లా అధ్యక్షులు ఉప్పరబోయిన రామ్మూర్తి. తెలంగాణ రైతు కూలీ సంఘం(ఏఐకెఎంకెఎస్) జిల్లా అధ్యక్షులు పున్నం చందర్ ల అధ్యక్షతన ఏప్రిల్ 15-2026న ర్యాలీ ప్రదర్శన ఇష్యూ జిల్లా కార్యాలయంలో వాల్ పోస్టర్స్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ ప్రెస్ మీట్ కి భారత కార్మిక సంఘాల సమైక్య(ఐఎఫ్టియు) రాష్ట్ర సహాయ కార్యదర్శి కందగట్ల సురేందర్. తెలంగాణ రైతు కూలీ సంఘం(ఏఐకేఎంకేఎస్) రాష్ట్ర అధ్యక్షులు ప్రసాదన్న. రైతు కూలీ సంఘం(ఆర్ సి ఎస్) జిల్లా అధ్యక్షులు మోకాళ్ళ సమ్మయ్య లు మాట్లాడుతూ గత 60 సంవత్సరాల నుంచి ఆదివాసీ ఇతర పేదలు సాగు చేసుకుంటున్నా పోడు భూములకు పట్టాలి ఇవ్వాలని, వీరిపై ఫారెస్ట్ అధికారుల వేధింపులు నిలుపుదల చేయాలని,గోదావరి ముప్పు బాధితులకు పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని రైతులకు కరెంటు నిరంతరం సరఫరా చేయాలని,వలస వచ్చిన గోత్తి కోయిలకు సౌకర్యాలు కల్పించాలని మొదలగు ప్రజా సమస్యల పరిష్కరించాలని, చెప్పి ఏప్రిల్ 15, 2026 వ్యవసాయ మార్కెట్ నుంచి బస్టాండ్ వరకు ప్రదర్శన అనంతరం కొత్తగూడెం క్లబ్ లోసదస్సు నిర్వహించడం జరుగుతుంది. ఈ సదస్సుకు పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్ ,కాకతీయ రిటైర్డ్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి ప్రముఖ మేధావి మోత్కూరు వెంకట్ నారాయణ తదితరులు హాజరవుతారని అన్నారు. తరతరాలుగా ఆదివాసీలకు పాలక ప్రభుత్వాలు అనేక చట్టాలను చేసినప్పటికీ అవి ఆచరణకి నోచుకోక బుట్ట దాఖలు అయ్యాయి తప్ప ఆదివాసీలను కాపాడుటలో ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు దాటవేసే పద్ధతిని అనుసరిస్తున్నాయని అన్నారు. ఇప్పటికే అనేక చట్టాలు ఉన్నప్పటికీ ఆదివాసి భూములను కాపాడలేకపోయాయని, 40 శాతం భూములు ఇప్పటికే అన్యక్రాంతం అయ్యాయి. పెసా,2006 అటవీ హక్కుల చట్టం. 1/70 యాక్ట్ అనేక చట్టాలు ఉన్నప్పటికీ ఆదివాసీలను ప్రభుత్వాలు మోసం చేయడం పరపాటుగా మారిందని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. గోదావరి ముప్పు బాధితులకు శాశ్వత పరిష్కారం చూపకుండా పాలకులు నిర్లక్ష్య వైఖరి చేపట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. నిర్వాసితులు అవుతుంటే ప్రభుత్వం ఎంత మాత్రం పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. యుద్ధ ప్రాతిపదికన మేరక ప్రాంతంలో నిర్వాసితులకు తక్షణమే ప్రభుత్వ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో కరెంటు కోతలతో మోటర్లు కాలిపోతూ సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకపోగా 24 గంటల కరెంటు సరఫరా చేస్తున్నామని చెప్పడం ఆసియాస్పదంగా ఉందని అన్నారు. తక్షణమే రైతులకు 24 గంటలు కరెంటు సరఫరా చేయాలని ఉన్నారు. అడవి, వన్యప్రాణుల సంరక్షణ పేరిట వైల్డ్ లైఫ్ పేరుతో 25 గ్రామాలను ఖాళీ చేయించడం సరైంది,కాదని అన్నారు. వీరికి పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశం, రాష్ట్రంలో కొంతమంది బడా కాంట్రాక్టర్లు కార్పొరేట్ పెట్టుబడి దారులకు సకల ఖనిజ సంపదను దోచి పెట్టడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచిస్తున్నాయని వారికి కోట్ల విలువలు చేసే ఖనిజ సంపాదన కట్టబెట్టటానికి ప్రభుత్వాలు పూనుకోవటం దుర్మార్గమైన వైఖరి అని దూయ్యబట్టారు. తదితర ప్రజా సమస్యల పై ఏప్రిల్ 16,2026న, జరిగే దానికి ప్రజలు, ఆదివాసీలు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీ సదస్సును విజయవంతం చేయాలని మూడు ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జిల్లా, రాష్ట్ర నాయకులు కెమిడి ఉప్పలయ్య,మలుగురి సుగుణ, గుమ్మడి మారయ్య, సూరేపల్లి వెంకటేశ్వర్లు చర్ప నారాయణ, వట్టం లక్ష్మి,గొంది లక్ష్మి అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.


## పేద కుటుంబానికి పెద్ద కొడుకులా అండగా నిలిచిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం: రూ. 5 లక్షల ఎల్.ఓ.సి (వైద్య సహాయం) మంజూరు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 01, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం రామన్నపేట గ్రామానికి చెందిన దాసరి రాజు అనే నిరుపేదకు చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం కొండంత అండగా నిలిచారు.దాసరి రాజు గత కొంతకాలంగా మధుమేహం (షుగర్) మరియు కాలు ఇన్ఫెక్షన్‌తో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. పరిస్థితి విషమించడంతో వైద్యులు ఇప్పటికే ఆయన ఒక కాలును తొలగించారు. ప్రస్తుతం రెండో కాలుకు కూడా ఇన్ఫెక్షన్ సోకడంతో ఆయన కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిపోయింది.ఈ విషయాన్ని గమనించిన స్థానిక నాయకులు బాధితుడి దీనస్థితిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. బాధితుడి పరిస్థితిపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మెరుగైన చికిత్స కోసం ప్రభుత్వం తరపున 5,00,000/- (ఐదు లక్షల రూపాయల) విలువైన వైద్య సహాయ



పత్రాన్ని (ఎల్.ఓ.సి)మంజూరు చేయించారు. దీని ద్వారా హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో రాజుకు ఉచితంగా మెరుగైన వైద్యం అందనుంది. తమ కుటుంబం కష్టాల్లో ఉన్నప్పుడు పెద్ద కొడుకులా స్పందించి, ప్రాణాపాయం నుండి కాపాడేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే దాసరి రాజు కుటుంబ సభ్యులు



Lr.No.4180/TLOC/2026/MLA-CPD/CMRF-LOC Dt.28-03-2026

To
Sri A.REVANTH REDDY GARU,
Hon'ble Chief Minister
Government of Telangana,
Chief Ministers Special Relief Fund
HYDERABAD.

Respected Sir,

Sub:- CMRF ISSUE OF LOC –Request-Regarding

*****

I am enclosing herewith the application for sanction of Letter of Credit (LOC) in respect of Dasari Raju,S/D/W/o.Durgaiah,R/o.Ramannapeta(v),Boinpalli (m),Rajanna Sircilla (Dist.) for sanction LOC.

| S. No | Name & Address | Aadhar | Cell No | Age | Disease | Hospital | Amount |
|---|---|---|---|---|---|---|---|
| 1 | Dasari Raju S/D/W/o.Durgaiah, Ramannapeta Boinpalli Rajanna Sircilla (Dist). | 446484126146 | 9493233803 | 42 | AIOD WITH RT FP | NIMS, Hyderabad | 5,00,000/- |

In view of the above, I request to kindly sanction LOC for Rs.5,00,000/- to the individual under CM Relief Fund.

With regards,

Yours sincerely,

(MEDIPALLY SATHYAM)
Member of Legislative Assembly
Choppadandi Constituency- 27

MLA Camp Office, CHOPPADANDI - 505 415, (Telangana State)

మరియు రామన్నపేట గ్రామస్తులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# అత్యవసర సేవల్లో ప్రతి క్షణం విలువైనదే

**-వేల మందికి ఊపిరి పోసిన అనుభవం సంతోషాన్నిచ్చింది**
**-తెలంగాణ పత్రికతో ఈఏంటి గోల్డెన్ హవర్ వివరణ**

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది ఏప్రిల్ 01

మానవ మనుగడలో మనిషికి ప్రశాంతత అంటే,డబ్బు,ఆస్తులు, సంతోషము ఇవేమీ కడ దాకా మనతో ఉండే వి కాదు అసలైన ప్రశాంతత అంటే బ్రతికే జీవితానికి ఏలాంటి ఆపద, అత్యవసర పరిస్థితి రాకుండా ఉంచుకోవడమే అసలైన ప్రశాంతత.తినే తిండి,తాగే నీరు, పీల్చే గాలి దేనిలో కూడా పరిశుభ్రమైన వాతావరణం కనిపించని పరిస్థితిని మనం ప్రతి రోజు చూస్తూనే ఉన్నాము. ప్రతి పల్లె నుండి మొదలుకొని,పట్టణం వరకు గల్లి, గల్లికి దవాఖానాలు ఆధునిక,అత్యాధునిక టెక్నాలజీ తో కూడిన ఆసుపత్రులు వేల సంఖ్యలో ఉన్నాయి,కానీ సగటు మందికి ఆపద వచ్చిన మరుక్షణంలో పేద, సాదా,ధనిక అనే తేడాలేకుండా ప్రతి ఒక్కరి వచ్చే మాట 108 అంబులెన్స్ ఎందుకంటే చనిపోయే కోనా ఊపిరితో కొట్టాడుతున్న క్షతగాత్రులకు ప్రాణ వాయువుగా, ఊపిరిగా, ఆపద్బాంధువుగా నిలిచేది, నమ్మేది, కేవలం అంబులెన్స్ అందులో ఉండే సిబ్బంది మాత్రమే. ప్రతి రోజు ఏదో ఒక చోట రోడ్డు ప్రమాదాలు, విషం తాగడం, పక్షవాతం, కడుపు నొప్పి, జ్వరం, మూర్ఛ, శ్వాస కోశం సంబంధిత వ్యాధులు, కిడ్నీ వ్యాధులు, జంతు దాడి, ఇలా ఎన్నో సమస్యలకు మొదటి పరిష్కారం 108 అంబులెన్స్ సేవల ప్రథమ చికిత్స,మొదటగా అంబులెన్స్ సిబ్బంది ప్రథమ చికిత్స అందించిన అనంతరమే ఆ ప్రాణి నిలుస్తుందా, నిలవదా అనే నిర్ధారణమే క్షతగాత్రుల కుటుంబాలకు అంబులెన్స్ సిబ్బంది ఇచ్చే గోల్డెన్ హవర్ ప్రథమ చికిత్స. లినా 6 సంవత్సరాల అనుభవంలో వేల మందికి సేవలు అందించా. నా పేరు శివలింగంప్రసాద్ నేను రాష్ట్ర అత్యవసర సేవల విభాగం ఈఎంఆర్ఐ జీవీకే సంస్థలో 6 సంవత్సరాల నుండి విధులు నిర్వర్తిస్తున్నారు. ఎమర్జెన్సీ సేవల్లో అప్రమత్తతో 108 కి సమాచారం అందిన క్షణం నుండి ,బాధితుని పరిస్థిని పరీక్షించి కావలసిన ప్రథమ చికిత్స అందించి





ప్రాణవాయువు అందించి ప్రాణాలు కాపాడటమే అత్యవసర సేవల విధి. ప్రతి రోజు ఏజెన్సీ మారుమూల సరైన రోడ్డు రవాణా మార్గం, అంబులెన్స్ కూడా వెళ్లలేని ప్రదేశాల వెళ్లి కూడా ఎంతో మందికి ప్రథమ చికిత్స అందించడమే కాకుండా ఆసుపత్రులకు దూరంగా ఉండే గోత్తి కోయ పేద ప్రజలకు సుఖ ప్రసవాలు చెయ్యడం, జ్వరం, మూర్ఛ, పాము కాటు, శ్వాస వ్యాధులు, ఎన్నో రకాల ప్రమాదాలకు ప్రథమ చికిత్స అందించి వేల మంది ప్రాణాలు కాపాడటమే బాధ్యతగా ఈ సేవల్లో ఆనందాన్ని పొందుతున్నాము. గోల్డెన్ హవర్ అంటే. గోల్డెన్ హవర్ అనేది 108 కి సమాచారం అందించిన వ్యక్తికి అంబులెన్స్ లో ఎక్కేవరకు ఉండే టెన్షన్ అందులో ఉండే సిబ్బంది అందించిన ప్రతి ప్రథమ చికిత్స కావచ్చు, ఆక్సిజన్ , గడ్డి మందు, పాము కాటు , రోడ్డు ప్రమాదంలో తల పగలడం,రక్త స్రావం అవడం, గర్భిణీ స్త్రీలకు ప్రసవం చెయ్యడం, మూర్ఛ వ్యాధులు, ఇలాంటి బాధితులకు మేమిచ్చే అత్యవసర సేవలు నిలిచే ఊపిరే గోల్డెన్ హవర్ బాధితులకు భరోసా నన్ను బ్రతికిస్తారని, కేవలం భాదుతునికే కాదు అతని మీద ఆధారపడి ఉన్న కుటుంబానికి కూడా అంబులెన్స్ సేవలు అంటే భరోసా. లిఎలాంటి అత్యవసర సేవలనైనా ఎదుర్కొనే సిబ్బంది అంబులెన్స్ 108. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ శివకుమారు. ఉమ్మడి వరంగల్ జిల్లా 108,102 అత్యవసర సేవల ప్రోగ్రామ్ మేనేజరీ పాటి శివకుమార్ ఈఏంటి సందర్భంగా మాట్లాడుతూ ములుగు జిల్లా వ్యాప్తంగా 14 108 అంబులెన్స్ లు ఉన్నాయని, ప్రతి గిరిజన మారుమూల ప్రదేశాల్లు సైతం వెళ్లి మా సిబ్బంది రాత్రింబవళ్లు సేవలు అందిస్తున్నారు, అందులో ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు, పాము కాటు,మూర్ఛ , శ్వాస ఇలాంటి ఎమర్జెన్సీ సేవలు అందించడంలో ముందుంటున్నారు. 108 కి సమాచారం అందించిన వెంటనే స్పందించి ఘటన స్థలానికి చేరుకొని చికిత్స అందించి కావలసిన ట్రీట్మెంట్ చేసి మెరుగైన సేవలకోసం మండల, జిల్లా ఆ పై ఆసుపత్రులకు తరలిస్తున్నారు. 24 గంటలు అప్రమత్తతతో ప్రజలకు సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.

# గౌరవనీయులైన బోధన్ ఏసిపి గారికి నమస్కరించి వ్రాయునది

తెలంగాణ పత్రిక రిపోర్టర్ మోహన్ బోధన్. ఏప్రిల్. 1.

విషయము : ఎస్సీ ఎస్టీ చట్టం నిరోధిక చట్టం ప్రకారం.. తమరికి ఫిర్యాదు నేను మీర్జాపురం రాహుల్ ం/శీ. సాయన్న. హరిజనవాడ వార్డ్ నెంబర్ 16. బోధన్ మండలనికి దళిత వర్గానికి చెందిన వ్యక్తిని. నేను 28/03/2026. తేదీన. వర్ని పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా వర్ని మండల సాక్షి దినపత్రిక రిపోర్టర్ నరేందర్ మరొక రిపోర్టర్ దళిత వర్గానికి చెందిన మిర్జాపురం రాహుల్ పై అసభ్యకరమైన నీచమైన పదజాలంతో నన్ను కాల్ రికార్డింగ్ లో దూషించడం జరిగింది. సాక్షి రిపోర్టర్ నరేందర్ కు నేను ఏ కులానికి చెందిన వానినో ముందే తెలిసి ఉన్నది. నరేందర్ సాక్షి దినపత్రిక ధీమా చూసుకొని అకారణంగా ఒక దళిత రిపోర్టర్ పై " గుద్ద మీద తంతా అంటూ మాక్య లవ్ డే' ( హిందీ పదజాలం) అని. నన్ను కాకుండా నా తల్లిని కూడా దూషించాడు. లంబడి కొడుకా... నీ గుద్ధ రేగింది. తంతా.. 'కొడుతా'. ' బలిసిందా'. 'బాడ్ కో ' రెండుసార్ల (హిందీ పదజాలం) నీ. లంజా కొడకా.. 'బలిసిందా కొడకా'.. " నువ్వు నన్నెందుకు చంపుతావు అంటే. " 100 సార్లు అంటాను రా. నీను కొట్టిస్తా. . చాలా నీచమైన అసభ్యకరమైన మాటలతో నన్ను దోషించి నాకు మానసిక బాధను మానసిక వేదనను కలగజేసి నా ఆత్మ గౌరవాన్ని మనోభావాలను దెబ్బతీసే కించపరిచినాడు. నేను గత రెండు రోజులుగా నరేంద్ర దూషించిన అసభ్యకరమైన మాటలకు భరించలేక



మానసిక వేదకు గురై ఆత్మహత్య చేసుకోవటానికి ప్రయత్నం చేసుకున్న. సాక్షి దినపత్రిక రిపోర్టర్ అని. నరేందర్ నన్ను ఇంతగా శరీర మానసికంగా వేధించడం ఇంతవరకు న్యాయం. నరేందర్ కు నేను ఏమైనా నష్టం కలిగించిన?. నగదు నష్టం కానీ. దాడి కానీ. అవమానం కానీ .. " నేను ఏమైనా చేశాను"? నరేందర్ నాపై కావాలని ద్వేషం పెంచుకొని . "నీ వల్ల నాకు ఏమవుతది సాక్షి దినపత్రిక ధీమా చూసుకొని ఉన్న అహంకారంతో దళిత వ్యక్తి అని చూడకుండా ఉద్దేశపూర్వకంగా నీచమైన సభ్యకరమైన మాటలతో శరీర మానసిక వేదనకు గురి అయ్యేవిధంగా నన్ను దూషించినాడు. దయచేసి తమరు బోధన్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ పెద్ద లై నందున వర్నిసాక్షి రిపోర్టర్ నరేందర్ పై భారత ప్రభుత్వం దళితులకు కల్పించిన చట్టాలు అనుసారంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. సాక్ష ఆధారాలు. వర్ని సాక్షి దినపత్రిక రిపోర్టర్ నీచ అసత్య అసభ్యకరమైన పదాలు ఉపయోగించిన కాల్ రికార్డింగ్ డివిడి రూపంలో జత చేస్తున్నాను కాఫీ టు.బోధన్ ఏసీపి కార్యాలయం.

# గంజాయి కేసులో ఐదుగురికి 20 ఏళ్ల జైలు శిక్ష

ఆత్మకూరు, ఏప్రిల్ 01, (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో నమోదైన గంజాయి అక్రమ రవాణా కేసులో ఐదుగురు నిందితులకు కోర్టు కఠిన శిక్ష విధించినట్లు స్థానిక సీఐ సంతోష్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం 2017 డిసెంబర్ 20న ఆత్మకూరు మండలం చౌల్లపల్లి శివారు లో పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా 100 కిలోల గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ గంజాయిని విశాఖపట్నం ప్రాంతం నుంచి మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించామని తెలిపారు. ఈ ఘటనలో పాల్గొన్న పవురాల వెంకటేష్, అబ్బోజు వెంకటేష్, పరిపల్లి కార్తిక్, అనంతుల సాంబయ్య, కొక్కరకొండ చంద్రయ్యలను పోలీసులు అరెస్టు చేసి ఎన్‌డిపిఎస్ చట్టం , వివిధ సెక్షన్‌ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం కేసును హనుమకొండలోని మొదటి అదనపు జిల్లా సెషన్స్ కోర్టులో విచారణకు సమర్పించారు. కేసును విచారించిన న్యాయమూర్తి బి. అపర్ణ దేవి నిందితులపై ఉన్న ఆరోపణలు రుజువయ్యాయని తేల్చి ఒక్కొక్కరికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1 లక్ష జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. కాగా ఈ కేసులో అప్పటి ఆత్మకూరు ఎస్సై బి. రవీందర్ ఫిర్యాదు చేయగా, ఆత్మకూరు సీఐ కె. రాజ్యలక్ష్మి దర్యాప్తు నిర్వహించారు. కోర్టులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి. రాజమల్లారెడ్డి వాదనలు వినిపించారు. ఈ కేసులో లైజన్ ఆఫీసర్‌గా ఏఎస్ఐ కె. పరమేశ్వరి, సీడీఓగా పీసీ ఆర్. ఉమేష్ పనిచేశారు. గంజాయి అక్రమ రవాణాపై పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తున్నట్లు సీఐ సంతోష్ తెలిపారు.

# తిమ్మంపేటలో పూజారి సురేందర్ బాబుకు ఘన సన్మానం

-అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం
-పాల్గొన్న జిల్లా, మండల నాయకులు

మంగపేట, ఏప్రిల్ 01: (తెలంగాణ పత్రిక)

భద్రాచలం శ్రీ కోదండ రామాలయం బోర్డు డైరెక్టర్‌గా నూతనంగా నియామకమైన పూజారి లక్ష్మీనర్సయ్య రాజకీయ వారసుడు పూజారి సురేందర్ బాబును బుధవారం వారి స్వగ్రామమైన తిమ్మంపేటలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. తెలంగాణ అంబేద్కర్ సంఘం మంగపేట మండల అధ్యక్షులు యెంపెల్లి వీరస్వామి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి, తిమ్మంపేట గ్రామ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దుర్గం శివప్రసాద్, బోడ శివయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాయకులు సురేందర్ బాబును శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మంగపేట మండల వ్యవస్థాపకులు పగిడిపెల్లి వెంకటేశ్వర్లు, యెంపెల్లి సమ్మయ్య, మంగపేట అంబేద్కర్ విగ్రహ దాత చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు, సంఘం జిల్లా అధ్యక్షులు ఎడ్ల నరేష్, డివిజన్ అధ్యక్షులు బాసారికాని హరికృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మండల ప్రధాన కార్యదర్శి మరియు మండల నాయకులు దాసరి ఎల్లన్న, మైప లాలయ్య, బోడ బొర్రయ్య, బాసారికాని నాగార్జున్, పుల్లూరి తిరుపతి, గోనె నాగేష్, కమలాపురం గ్రామ అధ్యక్షులు దాసరి బుజ్జి, గోమసు నర్సింహ రావు, గడల శ్రీకాంత్, గోమాసు లక్ష్మీనారాయణ, బొంబోతుల మురళి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.




# గూడూరు నియోజకవర్గ ఏర్పాటుకై, పార్టీలకు అతీతంగా అఖిలపక్ష సమావేశం

-గతంలో పాత తాలూకా, సమితి గూడూరు కేంద్రముగా పరిపాలన కొనసాగింపు
-గూడూరు తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత
-గూడూరు మండలం పరిపాలనకు కేంద్ర బిందువు, అందుకే నియోజకవర్గ ఏర్పాటుకు మూకుమ్మడిగా ప్రజల డిమాండ్

కొత్తగూడ/గంగారం ఏప్రిల్ 01. (తెలంగాణ పత్రిక. )


మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో జరిగిన అన్ని రాజకీయ పార్టీలు, కుల సంఘాల సమావేశంలో, గూడూరు నియోజకవర్గ జేఏసీ ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు మాట్లాడుతూ... ఢిల్లీలో జరుగుతున్న ప్రస్తుత పార్లమెంటు సమావేశంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న అసెంబ్లీ, పార్లమెంట్, డీ లిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) బిల్లును స్వాగతిస్తూ... గూడూరు మండలం 1909 నుండి పాత తాలూకా అలాగే సమితిగా గతంలో గూడూరు కేంద్రంగా పరిపాలనకు సారాధ్యం వహించిన ప్రాంతంగా... అన్నీ అవకాశాలు ఉన్నాయి. అందుకే గూడూరుకు అన్నీ రకాల అర్హతలు ఉన్న కారణంగా, ప్రత్యేక నియోజక వర్గం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష, నియోజక వర్గ ఏర్పాటు ఎజెండాగా, రానున్న రోజుల్లో ఎం ఆర్ ఓ, ఆర్డిఓ, కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే, రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్, అంతేకాకుండా ఢిల్లీ పెద్దల వరకు మన సమస్యను తీసుకెళ్లి, నియోజకవర్గ ఏర్పాటు కోసం ఎంత పెద్ద ఉద్యమానికైనా సిద్ధంగా ఉన్నామని అన్నారు. గూడూరు కేంద్రంగా నియోజక వర్గాన్ని ఏర్పాటు చేయాలని సంతకాల సేకరణతో పాటు, గ్రామపంచాయతీ లో తీర్మానాలు కూడా ప్రవేశపెట్టాలని అన్నారు. నేడు జరిగిన అఖిలపక్ష సమావేశం అనంతరం గూడూరు మండల తహసిల్దార్ కు నియోజకవర్గ ఏర్పాటు కోసమై వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో జేఏసీ కన్వీనర్ మేరెడ్డి సురేందర్, కామ్రేడ్ జోగా రణధీర్, నూనావత్ రాధా, భీరం శ్రీపాల్ రెడ్డి, నూకల సురేందర్, బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, కత్తి స్వామి, మాజీ జడ్పీటీసీ లు ఎండి. ఖాసిం, సుచిత్ర , సమ్మక్క, వాంకుడోత్ కొమ్మాలు నాయక్, నూనావత్ రమేష్ నాయక్, కామ్రేడ్ ధనసరి గోపన్నా, నూకల ఉపేందర్, వీరస్వామి, రాసమళ్ళ వెంకరేశ్వర్లు, వి. మోతిలాల్, పింగిలి శ్రీనివాస్, మహిపాల్, కప్పల అనిల్ గౌడ్, చంటి స్వామి, కంకటి ఉప్పలయ్య గౌడ్, జలగం సంపత్ రావు , అడ్డూరి బ్రహ్మ చారి, సైదులు, భరత్, గుర్రపు యాకాంబ్రం, ఇడంపాక శ్రీశైలం, పత్రిక మిత్రులు, ప్రస్తుత, మాజీ సర్పంచ్ లు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, ఎం సి పి ఐ (యు), సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ, సిపిఎం, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 01

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గశీ అయిజ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు గిర్నీ వెంకటేష్ ఆహ్వానం మేరకు నేడు గద్వాల్ మండలం అనంతపురం గ్రామంలో శ్రీ సీతారాముల ఆలయం నందు ఆయన కుమార్తె మౌనిక వెడ్స్ వీరేష్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులకు తలంబ్రాలు వేసి ఆశీర్వదించిన ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ విజయుడు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో చలివేంద్రం ప్రారంభం: వాహనదారుల దాహం తీర్చేందుకు చొరవ



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 01, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే వాహనదారులు మరియు ప్రజల సౌకర్యార్థం కార్యాలయ ప్రాంగణంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చే ప్రజల దాహం తీర్చడమే లక్ష్యంగా ఈ తాగునీటి సౌకర్యాన్ని కల్పించినట్లు జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్ తెలిపారు.ఈ చలివేంద్రాన్ని సహాయక మోటారు వాహన తనిఖీ అధికారి పృథ్వీరాజ్ వర్మ అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, సీనియర్ సహాయకురాలు కల్పన, జూనియర్ సహాయకురాలు శ్రావణి మరియు ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో రవాణా శాఖ అధికారులు తీసుకున్న ఈ నిర్ణయం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు

-జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 01, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజులు (ఏప్రిల్ 1వ తేది నుండి 30 తేదీ వరకు) జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరదాని, నిబంధనలకు విరుద్ధంగా డి.జే వినియోగించరాదని తెలిపారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## రెవిన్యూ సిబ్బందిపై దౌర్జన్యం చేసిన ఇసుక మాఫియా

తెలంగాణ పత్రిక బోధన్ ఏప్రిల్. 1.

బోధనలో ఇసుక మాఫియా బరితెగించి రెవెన్యూ అధికారులపై హత్యాయత్నానికి ఒడిగట్టింది అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు అన్న సమాచారంతో తనిఖీలు చేపట్టేందుకు వెళ్లిన ఆర్ఐ నాగేశ్వరరావు ట్రాక్టర్ను అడ్డుకున్న



డ్రైవర్ హైదర్ ట్రాక్టర్ను నేరుగా ఆర్ఐ నాగేశ్వరావు పైకి దూసుకెళ్లి ఈ ప్రమాదాము లో ఆర్.ఐ. నాగేశ్వరావు చేతికి తీవ్ర గాయమై ప్రాణప్రయాణం నుండి తృటిలో తప్పించుకున్నారు అధికారుల హెచ్చరికలను బెఖతరు చేస్తూ విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బందిపై దాడులకు దిగడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది ఈ ఘటనపై బాధితుడు ఫిర్యాదు మేరకు పోలీసులు డ్రైవర్ హైదర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తుకు ప్రారంభించారు ఇసుక మాఫియా ఆగడాలు మితిమీరిపోవడంతో ఇకపై అక్రమరవాణా దారులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఉన్నత అధికారులను కోరుతున్నారు.

# నేడే దమ్మపేట గ్రామసభ

తెలంగాణ పత్రిక/దమ్మపేట(ఏప్రిల్ 01)



ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 2వ తేదీ గ్రామసభలు నిర్వహించనున్న సందర్భంగా దమ్మపేట గ్రామ పంచాయతీ గ్రామ సభను మర్రి భక్తాంజనేయ స్వామి ఆలయం ప్రక్కన గల పంచాయతీ స్థలంలో సర్పంచ్ పగడాల రమాదేవి అధ్యక్షతన గురువారం ఉదయం 10 గంటల నుండి నిర్వహించనున్నట్లు, ఈ గ్రామసభలో సంబంధిత అధికారులు పాల్గొంటారు అని, గ్రామస్తులు పాల్గొని గ్రామసభను విజయవంతం చేయవలసిందిగా పంచాయతీ కార్యదర్శి బండి అనంత కుమార్ తెలియజేశారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం


# అంగన్వాడీలో వంటల పోటీలు





నెక్కొండ/ఏప్రిల్ 1 తెలంగాణ పత్రిక

నెక్కొండ మండలం పనికర గ్రామంలో ప్రజా పాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఐసీడీఎస్ నర్సంపేట ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రంలో వంటల పోటీలు నిర్వహించారు. సూపర్‌వైజర్ నజ్మా పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి సీడీపీవో మధురిమ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీగా నమోదైనప్పటి నుంచి ఐదేళ్లలోపు పిల్లల వరకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం, ఆటపాటల ద్వారా విద్య అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కేంద్ర పరిధిలోని పిల్లలను అంగన్వాడీకి తీసుకురావడంలో ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ఫుడ్ ఎగ్జిబిషన్‌ను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు నజ్మా, భాగ్యమ్మ, అంగన్వాడీ టీచర్లు నల్లా భారతి, శిరీష, అరుణ, విజయలలిత, వీరమ్మ, రాధాబాయి తదితరులు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# భిక్కనూరు పంచాయతీ కార్యాలయంలో పార్టీ హంగామాపై బీజేపీ ఆగ్రహం





భిక్కనూరు ఏప్రిల్ 01(తెలంగాణ పత్రిక)

భిక్కనూరు గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రాజకీయ కార్యకలాపాలకు వేదికగా మారుతోందని బీజేపీ మండల అధ్యక్షులు ఉప్పరి రమేష్ తీవ్రంగా మండిపడ్డారు. బుధవారం భిక్కనూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన ఒక సన్మాన కార్యక్రమంపై ఆయన తన అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యాలయాలు ప్రజా సమస్యల పరిష్కారానికి ఉండాలి తప్ప, రాజకీయ ప్రయోజనాల కోసం కాదని స్పష్టం చేశారు.”జిల్లా స్థాయి పదవి వస్తే పార్టీ కార్యాలయంలోనో లేదా ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లలోనో సన్మానాలు చేసుకోవాలి. కానీ,పంచాయతీ కార్యాలయాన్ని వాడుకోవడం చట్ట విరుద్ధం”అని ఆయన పేర్కొన్నారు. రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పంచాయతీ కార్యాలయాల్లో పార్టీ కార్యక్రమాలు నిర్వహించడం నిషేధం. ఇది పూర్తిగా అధికారుల బాధ్యతారాహిత్యం, బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న సర్పంచ్, వార్డు సభ్యులు ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహించడం వారి అజ్ఞానానికి నిదర్శనం అని ఘాటుగా విమర్శించారు. ఈ ఘటనపై తక్షణమే సంబంధిత అధికారులు వివరణ ఇవ్వాలని, లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ మరియు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ భవనాలను రాజకీయ అడ్డాగా మార్చడంపై స్థానికంగా కూడా చర్చ మొదలైంది. మరి దీనిపై పంచాయతీ పాలకవర్గం ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో పాల్గొననున్న షబ్బీర్ అలీ

- పలు అభివృద్ధి పనులు ప్రారంభం
- దోమకొండ సర్పంచ్ ఐరేణి నరసయ్య

కామారెడ్డి, ఏప్రిల్ 1, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గురువారం నిర్వహించే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ హాజరవుతారని దోమకొండ సర్పంచ్ ఐరేణి నరసయ్య బుధవారం స్థానిక విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలో గ్రామసభ అనంతరం దోమకొండలో సిసి రోడ్డు, మహిళా సంఘం భవనం ప్రారంభం చేస్తారని అన్నారు. కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# పటాన్‌చెరులో రాజకీయ యుద్ధం ముదురింది. మహిపాల్ రెడ్డికి కాటా శ్రీనివాస్ ఓపెన్ ఛాలెంజ్

పటాన్చెరు నియోజకవర్గం ఏప్రిల్ 1 తెలంగాణ పత్రిక



పటాన్‌చెరు నియోజకవర్గంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్, స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేస్తూ ఓపెన్ ఛాలెంజ్ విసిరారు. మీడియా సమావేశంలో ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా సంచలనం రేపుతున్నాయి. మహిపాల్ రెడ్డి తనపై చేసిన ఆరోపణలను నిరూపించాలని డిమాండ్ చేసిన కాటా... రేపు ఉదయం 11 గంటలకు బీరంగూడ శివాలయం వద్దకు రావాలని సవాల్ చేశారు. ఇద్దరం కలిసి తడిబట్టలతో దేవుడి సాక్షిగా ప్రమాణం చేసి నిజానిజాలు తేల్చుకుందామని పేర్కొన్నారు. “నేను తప్పు మాట్లాడితే దేవుడు నన్ను శిక్షిస్తాడు... నువ్వు తప్పు మాట్లాడితే నిన్ను శిక్షిస్తాడు” అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అక్రమాలపై తమ వద్ద పక్కా ఆధారాలు ఉన్నాయని కాటా శ్రీనివాస్ వెల్లడించారు. పోచారం, ఇంద్రేశం ప్రాంతాల్లోని సర్వే నంబర్లు 62, 64, 65, 178, 453లో భూకబ్జాలు, అక్రమ ప్లాట్ల వ్యవహారాలు జరిగినట్లు ఆరోపించారు. అక్రమ సంపాదనతో వేల కోట్లకు ఎదిగారని విమర్శించారు. తనపై ఇప్పటివరకు 96 కేసులు పెట్టారని ఆరోపించిన కాటా... తన మాటకు కట్టుబడి ఉంటానని, అవసరమైతే గుడిలో ప్రమాణం చేసి నిజం నిరూపిస్తానని స్పష్టం చేశారు. ఇకపై మహిపాల్ రెడ్డి అక్రమాలను ప్రతి గ్రామంలో బయటపెడతానని హెచ్చరించారు. ఇంకా ముందుకు వెళ్లి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ ప్రజల తీర్పుకు రావాలని కాటా డిమాండ్ చేశారు. తాను కూడా ఎన్నికల్లో పోటీ చేసి గెలవకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని ప్రకటించారు. “పటాన్‌చెరులో ఇక నువ్వో నేనో తేలాలి” అంటూ స్పష్టంగా సవాల్ విసిరారు. ఈ పరిణామాలతో పటాన్‌చెరు నియోజకవర్గంలో రాజకీయ పోరు మరింత ఉత్కంఠభరితంగా మారింది. రాబోయే రోజుల్లో ఈ వివాదం ఇంకా ఎలాంటి మలుపులు తిరుగుతుందో చూడాల్సి ఉంది.

# గీతంలో శ్రేష్ఠతకు ప్రోత్సాహం ఏస్ అవార్డులు 2026 ప్రదానం

పఠాన్చేరు ఏప్రిల్ 1 తెలంగాణ పత్రిక






హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం బుధవారం ప్రతిభను గౌరవించే లక్ష్యంతో “ఏస్ అవార్డులు--2026”ను ఘనంగా ప్రదానం చేసింది. విద్యార్థులలో శ్రేష్ఠతను పెంపొందిస్తూ, వారి ప్రతిభను వెలుగులోకి తీసుకురావడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్య, సాంస్కృతిక, క్రీడా రంగాలలో రాణించిన విద్యార్థులను ప్రత్యేకంగా సత్కరించారు. శ్రేష్ఠత, ఆవిష్కరణ, సృజనాత్మకత, నాయకత్వం, సామాజిక ప్రభావం వంటి విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులు అందజేశారు. క్రీడా విభాగంలో ఉత్తమ అథ్లెట్ (పురుషులు, మహిళలు), ఈ సంవత్సరపు ఉత్తమ జట్టు (టీమ్ ఆఫ్ ది ఇయర్), వర్ధమాన క్రీడా ప్రతిభ, క్రీడా ప్రదర్శనలో శ్రేష్ఠత వంటి అవార్డులను అందించి క్రీడాకారులను ప్రోత్సహించారు. అలాగే, విద్యార్థి క్లబ్బులు మరియు ప్రత్యేక ఆసక్తి సమూహాలు (SIGs) వారి సృజనాత్మకత, సహకారం, క్యాంపస్ కార్యకలాపాల్లో చూపిన చురుకుదనానికి గుర్తింపుగా సత్కారం పొందాయి. ఈ చర్య ద్వారా విద్యార్థుల్లో సామాజిక భావనను మరింత బలపరిచారు. ఈ సందర్భంగా గీతం ప్రతినిధులు మాట్లాడుతూ, విద్యతో పాటు సహ-పాఠ్య రంగాలలోనూ ప్రతిభను ప్రోత్సహించడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధించగల నాయకులను తీర్చిదిద్దడం తమ లక్ష్యమని తెలిపారు. అవార్డు గ్రహీతల స్ఫూర్తిదాయక కథలు ఇతర విద్యార్థుల్లో కూడా ఆకాంక్ష, ప్రేరణలను పెంచాయి. కార్యక్రమంలో గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ పాల్గొని విజేతలకు అవార్డులు అందజేశారు. స్టూడెంట్ లైఫ్ మేనేజర్ ఫిజా అహ్మద్, స్పోర్ట్స్ మేనేజర్ సూరజ్ వాడపల్లి కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

# వేసవి వడగాలులు నష్టాల నియంత్రణకు చర్యలు





-జనాల రద్దీ ఉండే ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాల్సి
-ఉపాధిహామీ పనులు, కొనుగోలు కేంద్రాల వద్ద నీడ, తాగు నీటి వసతి ఏర్పాటు చేయాల్సి
-కలెక్టర్ గరిమ అగ్రవాల్న్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 01, తెలంగాణ పత్రిక

వేసవి వడగాలులు నష్టాల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.వేసవి వడగాల్పుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య ఆరోగ్య శాఖ, అగ్ని మాపక శాఖ, అటవీ శాఖ, కార్మిక శాఖ, వ్యవసాయ శాఖ వివిధ శాఖల ఆద్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్, జిల్లా అటవీ శాఖ అధికారి బాలమణి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి బుధవారం సమీక్ష నిర్వహించారు. వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో రూపొందించిన పోస్టర్లను కలెక్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ... ఈ వేసవి కాలంలో వడగాలుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఆశ కార్యకర్త నుంచి జిల్లాస్థాయి అధికారి వరకు ప్రతి ఒక్కరి దగ్గర అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో తాగునీటి సరఫరాకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఏమైనా మరమ్మత్తు ఉంటే ముందస్తుగానే చేయించాలని ఆదేశించారు. మున్సిపల్, తహసీల్ కార్యాలయాలు, బస్టాండ్లు, జనాల రద్దీ ఉండే ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. వేసవి కాలంలో ప్రతి రోజు నీరు త్రాగడం, గొడుగు తీసుకుని బయటికి రావడం, వేడి గాల్పులు వచ్చే సమయంలో ఇంట్లో ఉండటం వంటి వివిధ అంశాలను ప్రజలకు తెలియజే యాలన్నారు. ఉపాధిహామీ పనులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నీడ కోసం టెంట్లు, ఓఆర్ఎస్ పాకెట్లు, నీటి సదుపాయం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అటవీ ప్రాంతాల్లో మంటలు వ్యాపించకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. మూగ జీవాల సంరక్షణకు అన్ని చర్యలు తీసుకోవాలని, అన్ని గ్రామాల్లో నీటి తొట్ల నిర్వహణ పక్కాగా ఉండేలా చూడాలని, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గోశాలపై పశు వైద్య, సంవర్ధక శాఖ అధికారి ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వాటి సంరక్షణకు అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయి, వైద్యాధికారి రజిత, వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, డీఆర్డీఓ గీత, మిషన్ భగీరథ అధికారులు అన్వర్, సుమలత, జిల్లా పంచాయతీ అధికారి షరీఫుద్దిన్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, కార్మిక శాఖ అధికారి నజీర్, అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి, పశు సంవర్ధక శాఖా అధికారి రవీందర్ రెడ్డి, మత్స్య శాఖ అధికారి సౌజన్య, జిల్లా రవాణాశాఖా అధికారి లక్ష్మణ్ కుమార్, పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

# రంగంపల్లి లోని సఖీ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

-హింసకు గురవుతున్న మహిళలకు సఖీ సెంటర్ ద్వారా సేవలు

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 01 ( తెలంగాణ పత్రిక )





హింసకు గురవుతున్న మహిళలకు సఖీ సెంటర్ ద్వారా సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం రంగంపల్లి లోని సఖీ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిసఖి సెంటర్ లోనే రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు. సఖి కేంద్రంలో కౌన్సిలింగ్ అందుకుంటున్న వివిధ జంటలను కలెక్టర్ సఖి సెంటర్ ద్వారా అందుతున్న సేవలు వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, హింసకు గురవుతున్న మహిళలకు సఖీ సెంటర్ ద్వారా రిలీఫ్ రావాలని, ఇటువంటి కేసుల పై అధిక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. సఖీ సెంటర్ కు వచ్చిన మహిళల సమస్య పరిష్కారానికి కృషి చేసి వారిని రెగ్యులర్ గా ఫాలో అప్ చేయాలని కలెక్టర్ తెలిపారు. సఖి సెంటర్ కు వచ్చే బాధితులకు అవసరమైన కౌన్సిలింగ్ అందించాలని, వివిధ కేసులలో అవసరమైన సందర్భంలో న్యాయ సలహా సైతం అందించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో విస్తృతంగా పర్యటిస్తూ సఖీ సెంటర్ ద్వారా అందించే సేవల గురించి ప్రచారం కల్పించి , సఖి సెంటర్ కు వచ్చే బాధితుల సంఖ్య పెంచాలని కలెక్టర్ అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభలను విజయవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)01 ఏప్రిల్

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ రెండవ తేదీన నిర్వహించే గ్రామ, వార్డు సభలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులకు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లాలోని అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దారులు, మండల అభివృద్ధి అధికారులు, పురపాలక సంఘాల కమిషనర్లతో జిల్లా కలెక్టర్ గూగుల్ మీట్ ద్వారా గ్రామసభల నిర్వహణపై మాట్లాడారు. షెడ్యూల్ ప్రకారం గ్రామ, వార్డ్ సభలను ఉదయం 9 గంటలకే ప్రారంభించాలని, సభలకు వచ్చే ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. సభల్లో సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొనేలా చూడాలన్నారు. ఇప్పటికే అమలు చేస్తున్న వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన కొత్త పథకాలు, చేపట్టిన ఆయా అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించాలన్నారు. ఆయా పథకాల వారీగా లబ్ధిదారుల వివరాలను ఇప్పటికే సంబంధిత మండలాలకు పంపించినందున సభల్లో వివరించాలన్నారు. కొంతమంది లబ్ధిదారులతో సభల్లో మాట్లాడించాలని, ఆయా పథకాలపై వారి అభిప్రాయాలను తీసుకోవాలన్నారు. బాల్య వివాహాలు వంటి సామాజిక సమస్యలపై కూడా చర్చించాలన్నారు. సభల్లో ప్రజలు ఏమైనా సమస్యలు తెలియజేస్తే వాటిని నోట్ చేసుకొని పరిష్కరించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. వేసవిలో జిల్లాలో ఎక్కడ తాగునీటి సమస్యలు ఉత్పన్నం అవ్వకుండా సంబంధిత అధికారులు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో వృద్ధులు, చిన్నారులు ఇబ్బంది పడకుండా సంబంధిత వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సలహాలు, సూచనలు తెలియజేయాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచుకోవాలని, వడదెబ్బ బారిన పడిన వారికి అవసరమైన వైద్య సహాయం చేయాలన్నారు. దాతల సహకారంతో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. గ్రామపంచాయతీలలో, పురపాలక సంఘాల్లో పనిచేస్తున్న మల్టీపర్పస్ కార్మికులు పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ చేసుకునేలా సంబంధిత అధికారులు ప్రోత్సహించాలన్నారు. 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైల్స్ క్లియరెన్స్, పరిశుభ్రత కార్యక్రమాల గురించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినందున అమలు చేయాలన్నారు.



సంబంధిత మండలాల అధికారులు తమ పరిధిలోని గురుకుల విద్యాలయాలు, వసతి గృహాలను తరచు సందర్శించాలని అక్కడి కార్యకలాపాలపై పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు. జనాభా గణనకు సంబంధించి ఇప్పటికే జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, ప్రభుత్వ విధి విధానాల ప్రకారం సంబంధిత సిబ్బంది ముందుకెళ్లాలన్నారు. ప్రజలకు అవసరమైన సేవలు అందించడంలో సంబంధిత అధికారులు ఎల్లవేళలా ముందుండాలని, జిల్లా అధికార యంత్రాంగం తరపున తాము కూడా ఏ సమస్య వచ్చిన పరిష్కరించేందుకు సహకరిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీకాంత్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

**-కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాల పై పోరాడుదాం..**

**-సిఐటియు గౌరవ అధ్యక్షులు గోమాస ప్రకాష్**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1,(తెలంగాణ పత్రిక)

మంచిర్యాల జిల్లా నస్పూర్ మండలం సిసిసి రైస్ మిల్స్ వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన చేయడం జరిగింది. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి, పెట్టుబడిదారులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని, వెంటనే 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని హమాలీ యూనియన్, సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షులు గోమాస ప్రకాష్ అన్నారు. బుధవారం పౌరసరఫరాల గోదాముల్లో పనిచేస్తున్న హమాలీ కార్మికులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు.ఈ లేబర్ కోడ్ లను ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి అమలు చేయాలని కేంద్రం నిర్ణయించిందని, ఈ కోడ్ లను అమలు చేస్తే కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులన్నీ హరించబడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంగం పెట్టుకునే హక్కు, వేతనాలు అడిగే హక్కు ,ఎనిమిది గంటల పని దినం తదితర వాటన్నింటిని కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. మళ్లీ బానిస రోజులు వస్తాయని, లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్యంగా పోరాడాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ యూనియన్ జిల్లా



ఉపాధ్యక్షులు సురేందర్, యూనియన్ కోశాధికారి మొగిలి, నాయకులు శంకర్, చంద్రయ్య, నాగన్న, శేఖర్, రాజు, సత్తయ్య ,రాజన్న, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మీడివెల్లి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య పనులు, నీటి సరఫరా పకడ్బందీగా చేయాలి






**-వేములవాడ మున్సిపల్ కౌన్సిల్ మెరుగైన సేవలు అందించాలి**

**-కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**-పన్నులు 100 శాతం వసూలు చేయించాలి**

**-వేములవాడ మున్సిపల్ బడ్జెట్ సమావేశానికి కలెక్టర్ హాజరు**

వేములవాడ, ఏప్రిల్ -01, తెలంగాణ పత్రిక.

వేములవాడ మున్సిపల్ పరిధిలో నిత్యం పారిశుధ్య పనులు, నీటి సరఫరా పనులు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ మున్సిపల్ బడ్జెట్ సమావేశాన్ని మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో బుధవారం నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై మాట్లాడుతూ అందరి సహకారంతో ఇటీవల మున్సిపల్ ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేశామని, నూతన సభ్యులకు అభినందనలు తెలియజేసారు. వేములవాడ మున్సిపల్ కౌన్సిల్ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. బడ్జెట్ మీటింగ్ చాలా కీలకమని, రెవెన్యూ వ్యయంలో భాగంగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు, కరెంట్ బిల్లులు, రుణాల చెల్లింపు, పారిశుధ్య పనులకు చెల్లింపులు, ఇతర ఖర్చులు ఉంటాయని, తప్పనిసరిగా 10 శాతం గ్రీన్ బడ్జెట్ ఖర్చు చేయాలని స్పష్టం చేశారు. నర్సరీల నిర్వహణ, మొక్కల పెంపకం, సంరక్షణకు ఖర్చు చేయాలని సూచించారు. మున్సిపల్ మొత్తం బడ్జెట్ లో 1/3 శాతం విలీన గ్రామాలు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి వినియోగించాలని తెలిపారు. మున్సిపల్ కార్మికులందరికీ వెంటనే బీమా చేయించాలని కమిషనర్ ను ఆదేశించారు. మున్సిపల్ కు రావాల్సిన పన్నులు 100 శాతం వసూలు చేయడంతో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ముందుకు వెళ్తే 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు అవుతాయని వెల్లడించారు. మున్సిపల్ వార్డ్ సభ్యులు తమ పరిధిలో ఇంటి, నీటి పన్ను, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు వసూలు చేసేందుకు సహకరించాలని, అన్ని షాప్ లు లైసెన్స్ తీసుకునేలా చూడాలని సూచించారు. మున్సిపల్ నిధులతో నిర్మించిన భవనాలు అన్ని వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ప్రతి రోజు పారిశుధ్య పనులు పక్కాగా చేయించాలని, తడి, పొడి చెత్త వేరువేరుగా ఇచ్చేలా అవగాహన కల్పించాలని సూచించారు. తడి చెత్తను ఎరువుగా చేసి విక్రయించాలని, పొడి చెత్తను విక్రయిస్తే బల్దియాకు ఆదాయం వస్తుందని తెలిపారు. పార్క్ లు, వైకుంఠధామాలు, పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణ పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు. వేములవాడ గుడి చెరువు బండ్ పార్క్ ప్రారంభానికి సిద్ధం అవుతుందని, నిర్వహణ పక్కాగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. డీఆర్ సీసీ కేంద్రం పక్కాగా నిర్వహించాలని సూచించారు. నాంపల్లి గుట్టపై ఎయిర్ ఫోర్స్ యుద్ధ విమానం ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. తాగునీటి సమస్య రాకుండా వార్డు సభ్యులు, అధికారులు చూసుకోవాలని తెలిపారు. ఏమైనా మరమ్మత్తు ఉంటే చేయించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, తహసీల్దార్ జయంత్ కుమార్, వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో దివ్యపడిపూజ మహోత్సవం





నర్సంపేట ఏప్రిల్ 1 తెలంగాణ పత్రిక

నర్సంపేట పట్టణం యందు శ్రీ శ్రీ ధర్మశాస్త్రి అయ్యప్ప దేవాలయ ప్రాంగణం యందు ఏప్రిల్ ఒకటి 2026 బుధవారం రోజున ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ ఆదేశాల మేరకు ఉత్తరాషాడ నక్షత్రంలో అయ్యప్ప స్వామికి దివ్య పడిపూజ మహోత్సవం ఏర్పాటు చేయగా పూర్తి బాధ్యులుగా వంగేటి గోవర్ధన్ పద్మావతి కుటుంబ సభ్యులతో పాల్గొనగా దివ్య పడిపూజ మహోత్సవం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు సైఫా సురేష్ ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి కోశాధికారి దొడ్డ రవీందర్ లు దివ్య పడిపూజ మహోత్సవ ఏర్పాట్లతో పూజ నిర్వాహకులు ప్రధాన అర్చకులు దేవిష్ మిశ్రా బృందం స్వామి వారి పంచలోహ విగ్రహం పల్లకి సేవలతో అలంకార ప్రియుడిగా అభిషేకాలు నిర్వహించగా 18 కలుశాల పూజలో మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో దివ్య పడిపూజ బాధ్యులు వంగేటి గోవర్ధన్ పద్మావతి కిరణ్ కుమార్ దీప్తి వేదశ్రీ బంధుమిత్రుల కుటుంబ సమేతంగా పాల్గొనగా మహా అన్నదాన ప్రసాద వితరణ నిర్వహించగా ఆంజనేయ స్వామి మాలదల స్వాములు వివిధ గ్రామాల నుండి పాల్గొని మాల ధరించి పాల్గొనగా దాతలు తలదాతలు అన్నదాతలు నిత్యదాతలు శ్రీరాం ఈశ్వరయ్య బండారుపల్లి చెంచారావు మద్దెనపల్లి సత్యనారాయణ శ్రీరాముల శంకరయ్య దొడ్డ వేణు మనోహర్ మల్యాల ప్రవీణ్ రాజు ఆకుల ప్రభాకర్ గిరగాని దుర్గేష్ గౌడ్ ఆలయ కమిటీ బృందంమేనేజర్ దేశిరాము గురుస్వాములు భజన మండలి కళ్యాణ్ రాముడు బృందం పాల్గొనడం జరిగింది.

## వృద్ధ తల్లిదండ్రుల ఆలనా- పాలన చూడడం

# బిడ్డల బాధ్యత ఆర్డీవో శ్రీదేవి

**-నిరుపేదలను ఆదుకోవడంలో డాక్టర్ కోడి శ్రీనివాసులు ఆదర్శం**

**-28వ నెల నిత్యావసర సరుకుల పంపిణీ చేసిన గాంధీజీ ఫౌండేషన్**



చండూరు తెలంగాణ పత్రిక



ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయం ప్రతినెల 30 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో చండూరు మున్సిపాలిటీ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు 2024 జనవరి ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం బుధవారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు 28 వ నెల పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా చండూరు ఆర్డీవో శ్రీదేవి హాజరై మాట్లాడుతూ సమాజంలో పేదలకు సహాయం చేయాలనే ఉద్దేశంతో ఎవరికి సహాయం చేయాలని ఒక స్పష్టతతో 30 మంది సరియైన పేదలను ఎంపిక చేసుకొని వారికి నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం అభినందనీయమని తెలిపారు. సమాజంలో చాలామందికి డబ్బులు ఉంటాయని, దానం చేసే గుణం చాలా తక్కువ మందికి ఉంటుందని, ఏదో ఒక నెల కాకుండా 28 నెలల నుండి ప్రతి నెల ఒకటవ తేదీన 30 మందికి నిత్యవసర సరుకులు పంచడం అభినందనీయమని అన్నారు. పనిచేయడానికి శక్తి లేకుండా కుమారులు, కూతుళ్లు లేని ఒంటరి మహిళలే ఎక్కువగా ఉన్నారని, వృద్ధ తల్లిదండ్రుల ఆలనా పాలన చూడడం బిడ్డల బాధ్యత అని గుర్తు చేశారు. చిన్నతనంలో తల్లిదండ్రులు మనల్ని ఏ విధంగా చూశారో, మన తల్లిదండ్రులు వృద్ధులు అయ్యాక మనం అదేవిధంగా చూడాలని తెలిపారు. గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ మా ఫౌండేషన్ 28 నెలలుగా 9 లక్షల రూపాయల నిత్యావసర సరుకులు పంపిణీ చేయడంతో పాటు, ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను, చనిపోయిన పేద కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని చేస్తూ వస్తుందని తెలిపారు. త్వరలోనే వాటర్ ట్యాంక్ సెంటర్లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ భార్గవ్, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, బుషిపాక యాదగిరి, బోడ విజయ్, బోడ సాయి, గోపి తదితరులు పాల్గొన్నారు.

# వేసవి కాలంలో త్రాగు నీటి ఎద్దడి లేకుండా చూడాలి





**-మంత్రి సీతక్క.**

**తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01:**

వేసవి కాలం లో త్రాగు నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని, యుద్ధ ప్రతిపాదికన ఇందిరమ్మ నిర్మాణాలు పూర్తి చేసే విధంగా చూడాలని, జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీరు అందే విధంగా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి త్రాగు, సాగు నీటి సరఫరా, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై జిల్లా ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని, గుత్తికోయ ప్రాంతాలలో ప్రత్యేక ప్రణాళికల చేతి పంపు, ట్రాక్టర్ ట్యాంక్ ద్వారా త్రాగునీరు సరఫరా చేయాలని పేర్కొన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. యుద్ధ ప్రతిపాదికన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయ్యేలా అధికారులు చూడాలని లబ్ధిదారులతో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకొని నిర్మాణాలలో వేగం పెంచేలా చూడాలని, మంజూరు అయిన ఇండ్ల లబ్ధిదారులు ఇప్పటివరకు గ్రౌండింగ్ చేయకపోతే దానికి గల కారణాలు సేకరించి లబ్ధిదారులు మహిళ సంఘం లో ఉంటే వారికి వెంటనే లక్ష రూపాయల రుణం అదే విధంగా చూడాలని అన్నారు. జిల్లాలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని ఉద్దేశంతో మొట్టమొదటిసారిగా 200 కోట్ల రూపాయల నిధులతో గోదావరి జలాలను జిల్లాకు మళ్లించడం జరుగుతుందని స్పష్టం చేశారు. అధికారులు అప్రమత్తంగా ఉంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, గ్రామ పంచాయితీలకు మంజూరు చేసిన నిధులను నియమ నిబంధనల ప్రకారం మాత్రమే ఉపయోగించుకోవాలని ఎట్టి పరిస్థితుల్లో ప్రజాధనాన్ని వృధా కాకుండా చూసుకోవాలని సూచించారు. చిన్న అభివృద్ధి పనుల ద్వారా ప్రజలకు పెద్ద మొత్తంలో ప్రయోజనాలు చేకూరుతాయని, జిల్లా అభివృద్ధి కోసం మెరుగైన ప్రణాళికలను సిద్ధం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంధాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్డీవో వెంకటేష్, ఆర్ డబ్ల్యూ ఎస్ సి ఈ సురేష్, ఈ ఈ మాణిక్య రావు, ఇర్రిగేషన్ ఈ ఈ నారాయణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణలో రైతులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ప్రత్యేక చర్యలు

**-అదనపు కలెక్టర్ సి. హెచ్ మహేందర్.**

**తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01:**

బుదవారం ఏటూరు నాగారం, తాడ్వాయి మండల కేంద్రంలలోని రైతు వేదికలో అదనపు కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భాల్లో అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు సహకార (81 ) ఐకెపి (52) గిరిజన కార్పొరేషన్ (0) (7) మొత్తం (140) కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని, అందుకు సంబంధించిన రైతుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి ప్రభుత్వం నుండి (డబ్బులు) పేమెంట్ త్వరగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ వెంట వెంటనే వారి వారి ఖాతాలలో డబ్బులు జమ కావడంజరుగుతుందన్నారు, కేంద్రాలలో అన్ని





మౌలిక వసతులు కల్పిస్తూ రైతులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా సంబంధిత శాఖల సిబ్బంది సమన్వయంతో కలిసి పని చేస్తాము అన్నారు అదే విధంగా హార్వెస్టర్ యజమానులకు, తసీల్దార్లకు ఆదర్శ రైతులకు, కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్న ఏజెన్సీ నిర్వాహకులకు రైతు వేదికలుగా ఉన్న ఏటూరునాగారం, తాడ్వాయి మరియు ములుగు ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాల్లో ఫైజల్ హుస్సేన్ కృష్ణవేణి, జిల్లా కేంద్రం నుండి పర్యవేక్షణ ద్వారా సహకార శాఖ ఐకెపి,,స్థానిక తహసీల్దారులు, వ్యవసాయ పౌరసరఫరాల శాఖ అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ పర్యవేక్షణ ద్వారా ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి సమస్యలు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకొని ముందుకు సాగుతున్నారు.

# మల్లంపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి







**-త్వరలోనే మల్లంపల్లి మండల పోలీస్ స్టేషన్ ఏర్పాటు. మంత్రి సీతక్క.**

**తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01:**

మల్లంపల్లి గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దాలని, ములుగు జిల్లా ప్రత్యేక చొరవతో అభివృద్ధి లో ముందుకు సాగాలని, త్వరలోనే మండల పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. బుధవారం ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం ఉపాధి హామీ పథకం పది లక్షల రూపాయల నిధులతో గ్రామైక్య సంఘం భవన నిర్మాణానికి, సి ఆర్ ఆర్ 72.50 లక్షల రూపాల నిధులతో అంతర్గత సిసి రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం, ఉపాధి హామీ పథకం 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన శ్రీనగర్ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., శ్రీనగర్ సర్పంచ్ మల్లేష్ యాదవ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని మల్లంపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం అని మంత్రి సీతక్క అన్నారు. ముఖ్యమంత్రి పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పడగానే మల్లంపల్లిని ప్రత్యేక మండలంగా ప్రకటించి, ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని హర్షం వ్యక్తం చేశారు. నూతన మల్లంపల్లి మండల కేంద్రం లో మండల సమైక్య భవనాలు రెండు నిర్మిస్తున్నామని, పరిపాలన సౌలభ్యం కోసం ఎంపీడీఓ, ఎంఆర్ఓ ఆఫీసులను ఒకే చోట మండల సముదాయ భవనం నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలోని అంగడి స్థలాన్ని మాస్టర్ ప్లాన్ తో ప్రజల అవసరాల కోసం అభివృద్ధి చేస్తామని, త్వరలోనే పోలీస్ స్టేషన్ మరియు అవసరమైన సిబ్బందిని కూడా కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు అందించేలా గ్రామసభల ద్వారా దరఖాస్తులను తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మహిళా సంఘంలోని సభ్యురాలు ప్రమాదవశాత్తు చనిపోతే రూ. 10 లక్షలు, సహజ మరణానికి రూ. 5 లక్షలు రూపాయలు అందించే విధంగా 'ఇందిరమ్మ జీవిత బీమా' పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. 'అక్షరమాల' కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో 7 లక్షల మంది మహిళలు చదువుకోవడం గర్వకారణమని, ములుగు జిల్లా నుంచి పరీక్ష రాసిన మహిళలను అభినందించారు. ఈ నెల 14న ఫలితాలు రాగానే ఉత్తీర్ణులైన వారిని సత్కరించి బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పథకం ద్వారా 18 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులను చేపట్టినట్లు వివరించారు. సిఆర్ఆర్, ఎంఆర్ నిధులతో జిల్లాలో 60 నుండి 70 శాతం మేర రోడ్ల పనులు పూర్తయ్యాయని, జిల్లాలో 40 వీఓ భవనాలు, కొత్తగా మంజూరు అయినా గ్రామపంచాయతీ కార్యాలయాలు, అంగన్వాడీ భవనాల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ త్వరలోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు. జిల్లాలో నీటి వనరుల వినియోగం కోసం వాగులపై చెక్ డాం నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, డి ఆర్ డి ఓ, శ్రీనివాస్, పంచాయతీ రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, అడిషనల్ డి ఆర్ డి ఓ శ్రీనివాస్, ఆర్డబ్ల్యూఎస్ డి ఈ సునీత, మండల ప్రత్యేక అధికారి కృపాకర్, సర్పంచ్ శ్యామ్ రావు, యం పి ఓ, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్ అమలు ఉపసంహరించుకోవాలి

-తెలంగాణ రాష్ట్రంలో నాలుగు లేబర్ కోడులను అమలు చేయమని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయాలి,
-కార్పొరేట్ వ్యక్తులకు ఉపయోగపడే విధంగా కార్మిక చట్టాల సవరణ.
-ఏప్రిల్ 1 ని బ్లాక్ డే గా పాటించాలి
-ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆలిధ్వర్యంలో ఆర్టీవో కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన




**నర్సంపేట ఏప్రిల్ 1 తెలంగాణ పత్రిక**

ఏప్రిల్ 1నుండి దేశవ్యాప్తంగా నాలుగు లేబర్ కోట్లను అమలులోకి రావడానికి నిరసిస్తూ తెలంగాణ రాష్ట్రంలో నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయమని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు నర్సంపేట ఆర్డీవో కార్యాలయం ముందు ఏఐటీయూసీ, సిఐటియు, డిఆర్టియు, ఏఐఎఫ్టి యు న్యూ, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపడం జరిగింది ఏ ఐ ఎఫ్ టి యు న్యూ రాష్ట్ర అధ్యక్షుడు మొడెం మల్లేశం బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి + మునీశ్వర్ ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ ఏఐసిటియు డివిజన్ కార్యదర్శి మాసూబ్ సిఐటియు పట్టణ కార్యదర్శి కందికొండ రాజు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం బహుళ జాతి కంపెనీలకు కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా శ్రామికుల శ్రమను దోచుకోవడానికి కార్మిక చట్టాల సవరణ చేసిందని పెట్టుబడిదారులకు భారతదేశంలో సమ దోపిడి చేసుకోవడానికి బలంగా కార్మిక చట్టాలు అడ్డుగా ఉన్నాయని వాటిని తొలగిస్తే సులువుగా దోపిడీ చేసుకోవడానికి వీలు వీలుంటుందని కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకోవచ్చు చట్టాల మార్పులు చేశారని ఏప్రిల్ ఒకటి నుండి దేశంలో మారిన చట్టాలు అమలులోకి వస్తాయని కేంద్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురావడాని ఈరోజు కార్మిక విద్రోహ దినంగా బ్లాక్ డే గా ప్రకటించాలని కోరారు బెంగాల్ కేరళ తమిళనాడు రాష్ట్రాల మాదిరిగా ఆ రాష్ట్రాల్లో మారిన కార్మిక చట్టాల సవరణ వ్యతిరేకిస్తూ నాలుగు లేబర్ కోర్లను అమలు చేయబోమని ఆ రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాయని ఆ విధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా అసెంబ్లీలో తీర్మానం చేసి అమలు చేయబోమని చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్టియు జిల్లా నాయకులు పాలడుగుల రమేష్ పోతరాజు కుమారస్వామి ఎఐఎఫ్ టీయు న్యూ నాయకులు రమేష్,, ఏఐటీయూసీ, నాయకులు నాగులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలకు ఉచిత విద్యుత్ సరఫరా

**తెలంగాణ పత్రిక.బోధన్ ఏప్రిల్ 01**



పట్టణాలలో, గ్రామాలలో గల అంగన్వాడీ కేంద్రాలకు ఉచిత విద్యుత్ సరఫరా దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ గోసం బస్తి లో గల అంగన్వాడీ కేంద్రంలో విద్యుత్ మీటర్ అమర్చి విద్యుత్ సరఫరాను అందించినట్లు డివిజన్ ఇంజనీర్ మహ్మద్ ముక్తార్ పేర్కొన్నారు. బోధన్ డివిజన్లో ఉన్న 129 అంగన్వాడీ కేంద్రంలో విద్యుత్ సరఫరా లేని కేంద్రాలకు విద్యుత్ సౌకర్యం ఉచితంగా ఇస్తున్నామన్నారు. ఉచిత విద్యుత్ కనెక్షన్ ప్రభుత్వ స్వంత భవనాలలో ఉన్న వాటితో పాటు అద్దె భవనాల్లో నడుస్తున్న అంగన్వాడీ కేంద్రాలకు సైతం ఉచిత విద్యుత్తు మీటర్ కనెక్షన్ ఏర్పాటు చేయబోతున్నామని ఆయన తెలిపారు. ఆయన వెంట ఏడిఈ కన్స్ట్రక్షన్ నిజామాబాద్ తోట రాజశేఖర్, ఏఈ ఆపరేషన్ టౌన్ 1 నాయిని కృష్ణ, స్థానిక కౌన్సిలర్ ఈర్నార్ల పోచవ్వ శంకర్, లైన్స్పెక్టర్ జనార్ధన్, విద్యుత్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్ సరోజ స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

## భాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఏసీపీ శ్రీనివాస్





**తెలంగాణ పత్రి.బోధన్ ఏప్రిల్ 01**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ సీపీ సాయి చైతన్య ఆదేశాల మేరకు ఏసీపీ శ్రీనివాస్ బుధవారం భాధిత కుటుంబీకులను కలిసి పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన బోధన్ మండలంలోని కల్దుర్కి గ్రామానికి పవన్, బిక్నెల్లి గ్రామానికి చెందిన మహాదేవ్ ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. ప్రమాద భాదితులకు ఇన్సూరెన్స్ పై భరోసా కల్పించారు. ఆయన వెంట సీఐ విజయ్ బాబు, ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి భావిత కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు ఉన్నారు.

# రక్తదాన శిబిరం తో ఆదర్శంగా నిలిచిన ధర్మారావుపేట గ్రామం

-తల సేమియా వ్యాధి చిన్నారుల కోసం రక్తదాన శిబిరం



కామారెడ్డి ,మార్చి 1,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం ధర్మరావుపేట గ్రామంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం కామారెడ్డి రక్తదాతల సమూహం మరియు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ షేక్ ఉమర్,ఉప సర్పంచ్ అశోక్ రెడ్డి, వార్డు సభ్యులు,యువజన సంఘాల సహకారంతో నిర్వహించిన రక్తదాన శిఖరం విజయవంతం కావడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్ లు తెలియజేశారు. 47 సార్లు రక్తదానం చేసి ఆదర్శంగా నిలుస్తున్న రక్తదాత సామల సంతోష్ రెడ్డి ని సన్మానించడం జరిగింది. ఈ రక్తదాన శిబిరంలో 51 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు, ఎర్రం చంద్రశేఖర్ లు మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ షేక్ ఉమర్,ఉప సర్పంచ్ లు,యువ పాలకవర్గం తలసేమియా వ్యాధి చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి కామారెడ్డి జిల్లాకే ఆదర్శంగా నిలవడం జరిగిందని, వారందరికీ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ చిన్నారులకు ప్రతి 15 రోజులకు రక్తం జీవితాంతం అవసరం ఉంటుందని వారి ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరి పైన ఉన్నదని అన్నారు. రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను, స్టీల్ వాటర్ బాటిల్ లు,టిఫిన్ బాక్స్ లను అందజేసిన దాతలు కమ్మరి ప్రవీణ్,దోమకొండ శ్రీనివాస్,మందుల రామచంద్రం లను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్, కోశాధికారి కస్వ వెంకన్న,ఎల్లంకి సుదర్శన్,నంగునూరి కాశీనాథం గ్రామ యువకులు పాల్గొన్నారు.

# ఫిజిక్స్ విభాగం కాన్ఫరెన్స్ బ్రోచర్ ఆవిష్కరించిన రిజిస్ట్రార్ ప్రో. యాదగిరి






కామారెడ్డి, ఏప్రిల్ 1,( తెలంగాణ పత్రిక)

ఈనెల 9,10 వ తేదీలలో ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో జరగనున్న నేషనల్ కాన్ఫరెన్స్ బ్రోచర్ ను రిజిస్ట్రార్ ప్రో.యాదగిరి ప్రధాన క్యాంపస్ లో బుధవారంఆయన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో "అడ్వాన్సెస్ ఇన్ సెమీకండక్టర్ అండ్ ఫంక్షనల్ మెటీరియల్స్" అనే అంశంపై పై జరిగే నేషనల్ కాన్ఫరెన్స్ విజయవంతం అవ్వాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఈ కాన్ఫరెన్స్ నుంచి సరైన జ్ఞనాన్ని పొందాలని సూచించారు. ఫిజిక్స్ పరిశోధనలు సమాజానికి అనుసంధానించాలని సూచించారు. ఆ వైపుగా ఈ కాన్ఫరెన్స్ దిశానిర్దేశం చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫిజిక్స్ హెడ్ డా.మోహన్ బాబు,బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్ డా.హరిత లక్కరాజు, అధ్యాపకులు డా.లలిత, డా.సరిత పిట్ల, డా.శ్రీమాత పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

-ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి






వరంగల్ జిల్లా, ప్రతినిధి ఏప్రిల్ 1, తెలంగాణ పత్రిక

పేదల జీవితాల్లో వెలుగులు నింపడం, సొంతింటి కలను నెరవేర్చడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు. బుధవారం గీసుగొండ మండలం వంచనగిరి గ్రామంలో మైనాల శ్రావణ్ కుమార్ నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా గృహాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, లబ్ధిదారులను శాలువాతో సన్మానించారు. అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. పేదల కళ్లలో ఆనందం నింపడం ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయనున్నట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా ఇళ్లను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అభివృద్ధి సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తూ, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

# జాతీయ స్థాయిలో మెరిసిన భిక్కనూరు ఆణిముత్యం

-సైలింగ్ లీగ్‌లో రిశ్విత ఘనవిజయం

భిక్కనూరు ఏప్రిల్ 01 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)




మండల కేంద్రానికి చెందిన ఆణిముత్యం పట్టుదల ఉంటే ఆకాశమే హద్దు అని నిరూపించింది, భిక్కనూరు ముద్దుబిడ్డ రిశ్విత ఇటీవల జరిగిన జాతీయ స్థాయి సైలింగ్ లీగ్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబర్చి,దేశ స్థాయిలో తన సత్తా చాటి గ్రామ కీర్తిని దశదిశలా వ్యాపింపజేసింది. కృషి ఉంటే.. విజయం సాధ్యమే అని నిరూపించింది. భిక్కనూరు గ్రామానికి చెందిన శ్రీకాంత్ గౌడ్ కుమార్తె రిశ్విత ప్రస్తుతం కామారెడ్డి పట్టణంలోని రెసిడెన్షియల్ పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. చిన్నప్పటి నుంచే క్రీడల పట్ల మక్కువ ఉన్న రిశ్విత ఆసక్తిని గమనించిన ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు ఆమెకు పూర్తి ప్రోత్సాహాన్ని అందించారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా,రాష్ట్ర స్థాయిలో మెరుగైన ప్రదర్శన ఇచ్చి జాతీయ స్థాయికి ఎంపికైంది. అడ్డంకులను అధిగమించి. జాతీయ స్థాయి పోటీల్లో కఠినమైన సవాళ్లు ఎదురైనప్పటికీ, ఎక్కడా వెనకడుగు వేయకుండా, ఆత్మవిశ్వాసంతో పోరాడి విజయం సాధించింది. రిశ్విత చూపిన తెగువ, ప్రతిభ క్రీడాకారులకు ఆదర్శంగా నిలిచింది. "మా పాఠశాల విద్యార్థిని రిశ్విత జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడం మా అందరికీ గర్వకారణం. సరైన ప్రోత్సాహం అందిస్తే గ్రామీణ విద్యార్థులు అద్భుతాలు సృష్టిస్తారని రిశ్విత నిరూపించింది."పాఠశాల ఉపాధ్యాయులు తెలియజేసారు. రిశ్విత సాధించిన ఈఘనవిజయం పట్ల భిక్కనూరు గ్రామ ప్రజలు, పాఠశాల సిబ్బంది మరియు స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

# రేవంత్ రెడ్డి అవకాశవాద రాజకీయాలు మానుకో

-అభివృద్ధి చెందిన కేరళలో కల్లబొల్లి కబుర్లు కాదు.
-సొంత రాష్ట్రం తెలంగాణను పేదరికం లేని రాష్ట్రంగా అభివృద్ధి చేసి చూపించు.
-మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా నికరంగా పోరాడేది వామపక్షాలు మాత్రమే.
-డబ్బు సంచులతో వెళ్లి కేరళ రాజకీయాలను కలుషితం చేసిన రేవంత్ రెడ్డి.
-సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 1




కేరళ ఎన్నికల ప్రచార సభలో పాల్గొని మోడీ పినరయ్ విజయన్ ఇద్దరు ఒకటేనని మాట్లాడిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ తీవ్రంగా ఖండించారు. స్థానిక మంచికంటి భవన్ లో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేరళలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ బీజేపీ ఒప్పందం చేసుకొని వామపక్షాలను కొన్ని స్థానాల్లో ఓడించారని,ఇది స్వయాన ఆ రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడే బహిరంగంగా ప్రకటించాడని ఆ ప్రకటన పట్ల రేవంత్ రెడ్డికి సోయి లేదా అని ప్రశ్నించారు. దేశ వ్యాప్తంగా బీజేపీ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా లౌకిక శక్తులను కలుపుకొని పోరాటం చేయాల్సిన కాంగ్రెస్ తమ అవకాశ వాద అధికార రాజకీయాల కోసం లౌకిక విధానాలకు తిలోదకాలిచ్చి వామపక్షాలను విమర్శించడం వారి అవకాశ వాద రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. దేశంలో మతోన్మాద రాజకీయాలను నికరంగా ఎదుర్కొనేది వామపక్షలేనని అన్నారు. కాంగ్రెస్ అవకాశ వాద రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని రేవంత్ రెడ్డి చెప్పినట్టుగానే కేరళ ప్రజలు విద్యావంతులు కాబట్టే అనేక రకాల విపత్తుల నుండి ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకున్నారని రెండవసారి వామపక్ష ప్రభుత్వానికి అధికారాన్ని కట్టబెట్టి చరిత్ర సృష్టించారని, ప్రజలు నమ్మకంతో ఇచ్చిన అధికారం ఉపయోగించుకొని అనేక రకాల సవాళ్లు, నిధులు ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వ వివక్షత మధ్య కేరళలో విజయన్ నాయకత్వంలో వామపక్ష ప్రభుత్వం దేశంలోనే రోల్ మోడల్ గా తీర్చిదిద్దిందని అన్నారు. ఈ అభివృద్ధిని చూసి కేరళ విద్యావంతులు మరల వామపక్ష ప్రభుత్వానికే పట్టం కడతారని అనేక సర్వేలు చెబుతున్నాయని రేవంత్ రెడ్డి చిల్లర రాజకీయాలకు కేరళ లాంటి చైతన్యవంతమైన గడ్డమీద అవకాశం లేదని పగటివేషగాడి రాజకీయాలు మానుకోవడం రేవంత్ రెడ్డికి మంచిదని ఆయన హితువు పలికారు. తెలంగాణ ప్రజల సొమ్మును కేరళలో వెదజల్లి ఇక్కడ ప్రజలను మోసం చేయడమే కాకుండా ఇప్పటి వరకు డబ్బు ప్రస్తావనే లేని కేరళ రాజకీయాలను కలుషితం చేశాడని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ హిందుత్వ వైఖరులను అవలంబిస్తూ, సంఘ్ పరివార్‌తో రాజీ పడుతోందనీ విమర్శించారు. వాస్తవానికి కాంగ్రెస్ పార్టీయే రైటిస్ట్ సైద్ధాంతికత వైపు మొగ్గు చూపుతోందనీ, పౌరసత్వ సవరణ చట్టం సహా పలు అంశాలపై మైనారిటీల హక్కులను పరిరక్షించేందుకు వామపక్షాలే రాజీలేని పోరాటానికి నాయకత్వం వహిస్తున్నాయి. కాంగ్రెస్, బీజేపీల రైటిస్ట్ రాజకీయాలకు బలమైన ప్రత్యామ్నాయాన్ని వామపక్షాలే చూపిస్తున్నాయనీ, కేవలం పాపులారిటీ కో సమే కాంగ్రెస్ నాయకులు ఇలాంటి హాస్యాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారనీ ఆరోపించారు. తెలంగాణలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు దిక్కు లేదుగానీ, కేరళ, అస్సాంలలో కూడా ఇవే హామీలు ఇచ్చి గెలుస్తాంనుకోవడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజె రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ ఏం జ్యోతి ఎంబి నర్సారెడ్డి బ్రహ్మాచారి కారం పుల్లయ్య లిక్కి బాలరాజు రేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ ఎస్ ఏ నబి దొడ్డ రవి స్వామి పద్మ వీర్ల రమేష్ రాంబాబు అర్జున్ భూక్య రమేష్ సాంబశివ తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీ దారుల చేతిలో బలి అవుతున్న ఆదివాసీలు

-ఏజెన్సీ ఏరియా లో వడ్డీ వ్యాపారస్థులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి
-ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ డిమాండ్

పెద్దగూడూరు/కొత్తగూడ/గంగారం ఏప్రిల్ 01 (తెలంగాణ పత్రిక)



మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల ఏజెన్సీ గిరిజన గూడాలలో ఆదివాసీ ప్రజలు దోపిడిదారుల చేతిలో బలి పశువులు అవుతున్నారు. వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని వడ్డీల మీద వడ్డీలు వేస్తూ, నిలువున దోచుకుంటున్నారని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ నాయకులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తుడుం దెబ్బ నాయకులు మాట్లాడుతూ.. 5వ షెడ్యూల్ ప్రాంతం లోకి విచ్చలవిడిగా వలసలు వచ్చి గిరిజనేతరులు ఇష్టానుసారం గా వ్యాపారాలు చేస్తూ.. ఆదివాసులను మోసం చేస్తున్నారని అన్నారు. మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం దుబ్బ గూడెం కి చెందిన, ఆదివాసీ రైతులను గ్రామానికి చెందిన ప్రైవేట్ వ్యాపారి గ్రామంలో వడ్డీ వ్యాపారం చేస్తూ.. ఫర్టిలైజర్ ఎరువులు అమ్ముతు నిరుపేదలు ఆర్థికంగా భరోసా లేని ఆదివాసీలను ఆసరాగా చేసుకొని వ్యాపారం చేస్తూ.. అధిక వడ్డీలు వసూలు చేస్తూ నిలువు దోపిడీ చేస్తున్నారు. 1960లో రూపొందించిన ఏజెన్సీ వడ్డీ వ్యాపార నిషేధి చట్టం ప్రధాన ఉద్దేశం, 5వ షెడ్యూల్ ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో సాహుకార్లు, వ్యాపారులు గిరిజనులను అధిగ వడ్డీలతో దోపిడీ చేయకుండా, గిరిజనుల భూములను అక్రమంగా స్వాధీనం చేసుకోవడం నిషేధమని ఈ చట్టం చెపుతుంది. ఈ చట్టం నిబంధనల ప్రకారం అధిక వడ్డీ వసూలు చేసే వారిపై చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠినమైన జరిమానాలు, అలాగే జైలు శిక్ష విధించాలని వారు వ్యాఖ్యానించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అక్రమంగా వడ్డీ వ్యాపారం చేస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ఆదివాసి ప్రజలను వడ్డీల పేరుతో భయభ్రాంతులకు గురిచేసిన వారిపై కఠినమైన శిక్షలు విధించాలని తుడుం దెబ్బ నాయకులు డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంపైన అధికారుల పర్యవేక్షణ లేకపోవడం, వాళ్ళ వలసలు పెరిగి మైదాన ప్రాంతం నుండి ఇక్కడ అక్రమంగా పెట్టుబడులు పెడుతూ.. వారి కష్టంతో కోట్ల రూపాయల లాభాలు సంపాదిస్తూ ఉన్నారని అన్నారు. ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం ఎం పట్టనట్టు వ్యవహరించడం వళ్ళ దోపిడీ దారులు చెలరేగిపోతున్నారు. ఇట్టి విషయం పైన స్థానిక మంత్రి దానసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్, జిల్లా ఉన్నత అధికారులు, ఐటీడీఏ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, విచారణ చేపట్టి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ఇటీవల కాలంలో ఏజెన్సీ ఏరియాలో ఇటువంటి సంఘటనలు తరచుగా జరుగుతున్నాయని, ఆదివాసులు సహనం కోల్పోతే తిరుగుబాటు తప్పదని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఆదివాసీలలో ప్రశ్నించే తత్వం పెరగాలి. ఎదిరించేవాడు లేకపోతే, బెదిరించే వాడిదే రాజ్యం అవుతుందని, ఏజెన్సీ ప్రాంత హక్కులు చట్టాలు కాపాడబడాలంటే ఆదివాసులు తిరుగుబాటు చేయక తప్పదని, ఈ ప్రాంత ఆదివాసీలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెల రాము, తుడుం దెబ్బ కొత్తగూడ మండల అధ్యక్షుడు పూనేం సందీప్, తుడుం దెబ్బ గంగారం మండల అధ్యక్షుడు పెనక వెంకన్న, తుడుం దెబ్బ నాయకులు ఇర్ప రవి, పెనక సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభావంతులైన విద్యార్థులకు 'రేణుక' పేరిట నగదు పురస్కారం అందిస్తాం





-రేణుక కుటుంబ సభ్యుల హామీ

దేవరుప్పుల, ఏప్రిల్ 1 (తెలంగాణ పత్రిక):

సుమారు 50 ఏళ్ల క్రితం మండలంలోని కడవెండి ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని, రచయితగా ఎదిగి, 2025లో ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించిన గుముడవెల్లి రేణుక పేరిట నగదు పురస్కారాలు అందజేస్తామని కుటుంబ సభ్యులు హామీ ఇచ్చారు. కడవెండి ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ ర్యాంకు సాధించే బాల బాలికలకు విడివిడిగా నలుగురికి ఈ బహుమతులు అందిస్తామని వారు వెల్లడించారు. ప్రథమ ర్యాంకు సాధించిన వారికి రూ. 10వేలు, ద్వితీయ ర్యాంకు సాధించిన వారికి రూ. 7500 చొప్పున నగదు పురస్కారాన్ని అందజేస్తామని కుటుంబసభ్యులు తెలిపారు. బుధవారం కడవెండి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను రేణుక కుటుంబ సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎన్.ఎన్. రాజును కలిసి తమ ప్రతిపాదనను ముందుంచారు. దీన్ని స్వాగతించిన హెడ్మాస్టర్ రాజు మాట్లాడుతూ ఈ నిర్ణయం వల్ల విద్యార్థుల్లో చదువులో ముందు నిలవాలనే పట్టుదల, ఆసక్తి మరింత పెరుగుతుందన్నారు. అనంతరం ఉపాధ్యాయులు స్కూలు విద్యార్థులను సమావేశపర్చగా, వారిని ఉద్దేశిస్తూ రేణుక తండ్రి, విశ్రాంత ఉపాధ్యాయులు గుముడవెల్లి సోమయ్య, రేణుక సోదరుడు జీవీకే ప్రసాద్ ప్రసంగించారు. అన్యాయాలకు, వివక్షకు తావులేని ప్రపంచాన్ని కోరుకున్న రేణుక పేరిట నగదు బహుమతిని ప్రకటించడం ద్వారా విద్యార్థుల్లో చదువులతో పాటు సమాజం పట్ల మెరుగైన భావాలు ఏర్పడేందుకు దారి తీయాలని ఆశిస్తున్నామని సోమయ్య అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవడాన్ని చులకనగా చూడడం సరైంది కాదని ప్రసాద్ అభిప్రాయం వ్యక్తం చేశారు. వాస్తవానికి ప్రైవేటు పాఠశాలలతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయులకే మెరుగైన శిక్షణ, శాస్త్రీయమైన అవగాహన ఉంటాయని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు సాధిస్తున్న విజయాలే దీనికి నిదర్శనమని ఆయనన్నారు. కాబట్టి విద్యార్థినీ విద్యార్థులంతా 'రేణుక నగదు పురస్కారాన్ని' గెలుచుకునేందుకు పోటీ పడి చదవాలని కోరారు. ఈ నగదు పురస్కారాన్ని ప్రతి యేటా అక్టోబర్ 14న రేణుక జయంతి రోజున ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా అందజేస్తామని కుటుంబ సభ్యులు ప్రకటించారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ తో పాటు ఉపాధ్యాయులు రేణుక కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రేణుక తల్లి జయమ్మ, పెదనాన్న లక్ష్మీనరసయ్య, పెద్దమ్మ చంద్రమ్మ, మేనత్త మరుద్వతి, సోదరుడు రాజశేఖర్‌తో పాటు రేణుక దగ్గరి బంధువులు సోమేశ్, శ్రీనివాస్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణము నిలిపివేతకు కోర్టు స్టే ఆర్డర్

-వివాద స్థలంలో నిర్మాణం వద్ద ఇరు వర్గాల వాగ్వాదం
-ఎస్ఐకి పంచాయతీ సెక్రెటరీ ఫిర్యాదు
-100 నెంబర్ కు డయల్ చేసిన బాధితులు

కామారెడ్డి, ఏప్రిల్ 1, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలో కోటి రూపాయల విలువైన భూమి కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేస్తున్న విషయంలో ఆ స్థలం బాధితులు న్యాయం కోసం కేసు వేశారు. ఈ విషయంలో కోర్టు అక్రమ నిర్మాణాలు ఆపివేయాలని ఇంజక్షన్ ఆర్డర్ ఇవ్వడంతో దోమకొండ మండల కేంద్రంలో బుధవారంస్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. దోమకొండ మండల కేంద్రంలోని సర్వే నంబర్ 1697 లో 9 గుంటల భూమి ఉంది. బుచ్చ మల్ల పోషవ్వ పేరిట ఉన్న భూమిని తప్పుడు నకిలీ పత్రాలతో ఇతరులు రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో బాధితురాలు కామారెడ్డి కోర్టును ఆశ్రయించారు. కామారెడ్డి అడిషనల్ జూనియర్ మెజిస్ట్రేట్ దీక్ష అక్రమ నిర్మాణాలను ఆపివేయాలని మూడు రోజుల క్రితం ఇంజక్షన్ ఆర్డర్ జారీ చేశారు. వివాదాస్పద స్థలంలో భూమిని తప్పుడు పత్రాలతో ఖరీదు చేసిన శరత్ కుమార్ పనులు జరుపుతుండడంతో బాధితుల తరపున బంధువులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అక్రమ నిర్మాణం పనులు నిలిపివేయాలని నిరసన చేపట్టారు. పనులు కొనసాగడంతో బాధితులు 100 నెంబర్ డయల్ చేశారు. దోమకొండ ఎస్సై ప్రభాకర్కు పంచాయతీ కార్యదర్శి యాదగిరికి మండల అభివృద్ధి అధికారి తహసీల్దారులకు కోర్టు ఆర్డర్లను బాధితులు అందజేశారు. కామారెడ్డి ఆర్డీవో ఆదేశిస్తే అక్రమ నిర్మాణాలు ఆపివేస్తానని దోమకొండ పంచాయతీ సెక్రెటరీ యాదగిరి బాధితులకు స్పష్టం చేశారు. బాధితులు గ్రామపంచాయతీ ముందు సర్పంచ్ ముందు తమ భూమిని కబ్జా చేసి అక్రమ నిర్మిస్తున్నారని ఆందోళన చేపట్టి నిరసన తెలియజేశారు. దొంగ డాక్యుమెంట్లతో నిర్మాణం... కోర్టు ఇంజెక్షన్ ఆర్డర్‌ను పట్టించుకోరా? దోమకొండ మండల కేంద్రంలో 9 గుంటల స్థలంపై వివాదాస్పద నిర్మాణం కొనసాగుతుండటం స్థానికంగా ఆందోళనకు దారితీస్తోంది. దొంగ డాక్యుమెంట్లు సృష్టించి కొత్తగా నిర్మాణ పనులు చేపడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై బాధితులు కోర్టును ఆశ్రయించగా, 2026 మార్చి 25న కోర్టు ఇంజెక్షన్ ఆర్డర్ జారీ చేసినట్లు సమాచారం. అయినప్పటికీ, ఆ ఆదేశాలను పట్టించుకోకుండా నిర్మాణ పనులు యథావిధిగా కొనసాగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శి యాదగిరిని సంప్రదించగా, "ఆర్డీవో కార్యాలయం నుంచి అధికారిక కాపీ అందిన తరువాత చర్యలు తీసుకుంటాం" అని సమాధానం ఇచ్చినట్లు తెలిసింది. కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ నిర్మాణం కొనసాగడంపై అధికారుల నిర్లక్ష్యం ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ఓటర్ జాబితా పై రాజకీయ పక్షాల నాయకులతో సమావేశమైన కలెక్టర్

కామారెడ్డి ,ఏప్రిల్1, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ఓటర్ జాబితా ప్రత్యేక సమీక్ష (ఎస్ ఐ ఆర్--2025) కార్యక్రమానికి సంబంధించిన ముఖ్య సూచనలపై కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన బుధవారం మినీ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఎస్ ఐ ఆర్ 2025 ప్రక్రియలో భాగంగా ఓటర్ల వర్గీకరణ, నమోదు, ధృవీకరణ చర్యలను సమగ్రంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చ జరిగింది. కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకారం అత్యంత అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఓటర్లను నాలుగు ప్రధాన వర్గాలుగా విభజించినట్లు వివరించారు: కేటగిరి ఏ 2025 సంవత్సరపు ఓటర్ జాబితాలో నమోదై, వయస్సు 39 సంవత్సరాల పైబడిన వారు 2002 ఓటర్ జాబితాలో కూడా నమోదు ఉన్న వ్యక్తులు. కేటగిరి బి 2025 సంవత్సరపు ఓటర్ జాబితాలో నమోదై, వయస్సు 39 సంవత్సరాల పైబడిన వారు అయితే 2002 ఓటర్ జాబితాలో నమోదు లేని వ్యక్తులు. కేటగిరి సి 2025 సంవత్సరపు ఓటర్ జాబితాలో నమోదై, 21 నుండి 38 సంవత్సరాల మధ్య వయస్సు గల ఓటర్లు. కేటగిరి డి 2025 సంవత్సరపు ఓటర్ జాబితాలో నమోదై, 18 నుండి 20 సంవత్సరాల మధ్య వయస్సు గల యువ ఓటర్లు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి వర్గానికి చెందిన ఓటర్ల వివరాలను ఖచ్చితంగా సేకరించి, ఎలాంటి తప్పులు లేకుండా ఓటర్ జాబితాను నవీకరించాల్సిన బాధ్యత అందరి మీద ఉందన్నారు. డూప్లికేట్ నమోదు, మరణించిన వారి పేర్లు, చిరునామా మార్పులు వంటి అంశాలను గుర్తించి సరిచేయాలని సూచించారు. అంతేకాకుండా, రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ బూత్ స్థాయి ఏజెంట్లు ను తప్పనిసరిగా నియమించాలని, వారితో సమన్వయం చేసుకుంటూ ఓటర్ జాబితా పరిశీలన, సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి పోలింగ్ బూత్ వద్ద బిఎల్ ఏలు చురుకుగా పనిచేయడం ద్వారా తప్పులు తగ్గి, ఖచ్చితమైన ఓటర్ జాబితా సిద్ధమవుతుందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, విశ్వసనీయత పెంపొందించడంలో రాజకీయ పార్టీల పాత్ర ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. మ్యాపింగ్ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించబడాలని, ప్రతి దశలో స్పష్టత ఉండేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీవోగిరి, ఎన్నికల విభాగ అధికారులు, సంబంధిత సిబ్బంది వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పథకం... పేదల కళ్ళలో ఆనందం..

-మాజీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01,(తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం తో పేదల కళ్ళలో ఆనందం వ్యక్తం అవుతుందని మంచిర్యాల మాజీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ అన్నారు. బుధవారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 49 వ డివిజన్ లో లబ్ధిదారులైన ఫర్జానా బేగం మరియు రుబీన నహీద్ పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహ ప్రవేశానికి మాజీ డిసిసి అధ్యక్షురాలు సురేఖ, మేయర్ ధర్ని మధుకర్ తో కలిసి ప్రారంభించారు. నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా మేయర్ ధర్ని మధుకర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజలకు ప్రభుత్వ పథకాలు ఎంత త్వరగా చేకూరుతున్నాయే పూర్తవుతున్న ఈ ఇందిరమ్మ గృహాలు నిదర్శనమని, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అండదండలతో మరింత అభివృద్ధి కోసం ముందుకెళ్తామని ఈ సందర్భంగా మేయర్ దర్నీ మధుకర్ తెలియజేశారు. ఇందిరమ్మ ఇండ్లు గృహ ప్రవేశానికి విచ్చేసిన సురేఖ ను లబ్ధిదారులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల పట్టణ అధ్యక్షులు, 14వ డివిజన్ కార్పొరేటర్ తూముల నరేష్, స్థానిక కార్పొరేటర్లు ,హౌసింగ్ బోర్డు అధికారులు, కాంగ్రెస్ పార్టీనాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పిహెచ్‌సీలో హెచ్ పివి టీకా కార్యక్రమం ప్రారంభం



కామారెడ్డి, ఏప్రిల్ 01 ,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాసదాశివనగర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం హెచ్ పివి టీకా కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ శ్రీమతి వంకాయల శిరీష, ఉపసర్పంచ్ ప్రవీణ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్ల రాజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ 14-15 సంవత్సరాల వయస్సు గల ఆడ పిల్లలు ఈ టీకాను తప్పనిసరిగా వేయించుకోవాలని, ఈ టీకా గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 14 సంవత్సరాల వయస్సు గల బాలికలకు టీకాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పల్సా హరీష్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నాగరాజు, పిహెచ్‌సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ పట్టణంలో చికెన్ షాప్ ఓనర్స్ సబ్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేత



మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 1:(తెలంగాణ పత్రిక)

మిర్యాలగూడ పట్టణంలోని చికెన్ షాప్ ఓనర్స్ ఆధ్వర్యంలో చికెన్ షాప్ లను బంధు కార్యక్రమన్ని విజయవంతం గా నిర్వహించడం జరిగింది. పౌల్ట్రీలు కార్పొరేట్ కంపెనీల విధానాల వల్ల వారు అనుసరించే పద్ధతుల వల్ల పౌల్ట్రీ ట్రేడర్స్ షాప్ ఓనర్స్ చాలా తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవటం జరుగుతుంది. దీనికి నిరసనగా ఈరోజు చికెన్ షాప్ ఓనర్స్ అండ్ ట్రేడర్స్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ చేపట్టి అనంతరం సబ్ కలెక్టర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. చికెన్ షాప్ ఓనర్స్ యొక్క బాధను ఆవేదనను ప్రభుత్వం అర్థం చేసుకోవాలని వారు అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో చికెన్ షాప్ ముందు అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, కార్యదర్శి రాంబాబు, పేలపోలు శ్రీనివాస్, రియాజ్ భాయ్, తిరుమల్ రావు, షఫీ, మరియు కార్యవర్గ సభ్యులు ఓనర్స్ అందరు కూడా పాల్గొనడం జరిగింది.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో ఇంటి వద్దకే వైద్య బృందం






భిక్కనూరు ఏప్రిల్ 01 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో బుధవారం కామారెడ్డి ప్యాలియేటివ్ కేర్ టీమ్ ప్రజాపాలన ప్రగతి- ప్రణాళికలో భాగంగా జిల్లాలోని భిక్కనూరు మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో పడకకు పరిమితమైన రోగులకు వృద్ధుల కోసం వైద్య బృందం వారి ఇంటివద్దకు వెళ్లి ఆరోగ్య పరిస్థితులను పరీక్షించారు, వీటిలో భాగంగా వివిధ రకాల పరీక్షలు నిర్వహించి, కావలసిన మందులను పంపిణీ చేశారు వారు అందించిన సేవలు లిఎన్ సి డి స్క్రీనింగ్ (బిపి.జిఆర్బిఎస్) లిఫిజియోథెరపీ సేవలు, లికౌన్సిలింగ్ మానసికసహాయం,లినిరంతర ఔషధ సరఫరా పర్యవేక్షణ, ఈకార్యక్రమాన్ని డాక్టర్ శ్రీ ఘనశ్యామ్, మెడికల్ ఆఫీసర్ (ప్యాలియేటివ్ కేర్) కామరెడ్డి డాక్టర్ కే రాజేష్ ఫిజియోథెరపిస్ట్ నిర్వహించారు ప్రతి ఇంటికి కరుణతో కూడిన వైద్య సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని ఈ సందర్భంగా వారు తెలిపారు, ఈ క్రమంలో భిక్కనూరు మండల వైద్యాధికారి వెంకటరమణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరగనున్న వంట వార్పును విజయవంతం చేయాలని ఆర్టిజన్ ఉద్యోగులకు పిలుపు

-టీవీఏఈ జాక్ టీ జి ట్రాన్స్కో వైస్ చైర్మన్ వూట్ల ప్రభుదాస్ ..

కరీంనగర్/వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 1( తెలంగాణ పత్రిక ).



కరీంనగర్ జిల్లా విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగులు కార్మికుల సమస్యలపై, ఎస్సీ సర్కిల్లో వంట వార్పు కార్యక్రమాన్ని గురువారం జిల్లా కేంద్రంగా పెద్ద ఎత్తున చేపట్టనున్నారు. ఆర్టిజన్స్ ఉద్యోగులు 1535 విద్యుత్ కార్మికులు, అనుమాన్య, పీస్ రేటు ఉద్యోగులు సమైక్యంగా కలిసి, రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వంటా వర్పు కార్యక్రమాన్ని నిర్వహించనున్నారని, వంటావార్పు కార్యక్రమాన్ని ఆర్టిజన్ ఉద్యోగులు విజయవంతం చేయాలని, టీవీ ఏఈ జాక్ ట్రాన్స్కో వైస్ చైర్మన్ వూట్ల ప్రభుదాస్ ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు.

## పొద్దుతిరుగుడు సేకరణకు అన్ని ఏర్పాట్లు

-కలెక్టర్ గరిమ అగ్రవాల్
-మార్క్ ఫెడ్, వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ అధికారులతో సమీక్ష



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 01, తెలంగాణ పత్రిక

పొద్దుతిరుగుడు సేకరణకు అన్ని ఏర్పాట్లు చేయాలని మార్క్ ఫెడ్ అధికారులను కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పొద్దుతిరుగుడు పంట కొనుగోలుపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మార్క్ ఫెడ్, వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ అధికారులతో బుధవారం సమీక్ష సమావేశం కలెక్టర్ నిర్వహించారు. కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలో పొద్దుతిరుగుడు పంట 1,700 ఎకరాల్లో సాగు చేశారని వెల్లడించారు. ఈ పంట కొనుగోలుకు మార్క్ ఫెడ్ ఆద్వర్యంలో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. కొనుగోలు కోసం కావాల్సిన సామాగ్రి, వేయింగ్ యంత్రాలు అన్ని ముందస్తుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. క్వింటాల్ పొద్దుతిరుగుడుకు రూ.7721 మద్దతు ధర ఉందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. రైతులు దీర్ఘకాలం పాటు ఆదాయం వచ్చే ఆయిల్ పామ్ సాగు చేయాలని సూచించారు. దీంతో అధిక దిగుబడి, ఆదాయం వస్తుందని తెలిపారు. సన్న వడ్లు పండించేలా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. మద్దతు ధర, బోనస్ ఇతర లాభాలను రైతులకు వివరించాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, మార్క్ ఫెడ్ డీఎం హబీబ్, సహకార శాఖ అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారం గిరిజన మినీ గురుకులంలో నిర్మించనున్న అదనపు తరగతుల పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి లక్ష్మణ్ కుమార్










-గిరిజన విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనకు చర్యలు.
-మినీ గురుకులం ను 10వ తరగతి వరకు నడిపేలా అప్ గ్రేడ్

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 01 ( తెలంగాణ పత్రిక )

గిరిజన విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనకు చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.బుధవారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మారం గిరిజన మినీ గురుకులంలో నిర్మించనున్న అదనపు తరగతుల పనులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ,ప్రభుత్వ ఉన్న సమయంలో మినీ గురుకులం పర్యటించినప్పుడు పిల్లలు పడుతున్న బాధలను గమనించి జిల్లా కలెక్టర్ సహకారంతో డైనింగ్ హాల్ నిర్మాణం పూర్తి చేశామని మంత్రి గుర్తు చేశారు. ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలకు చెందిన పిల్లలకు బాగా చదువుకోవాలని లక్ష్యంతో అవసరమైన చర్యలు చేపడుతున్నామన్నారు. ధర్మారం గిరిజన శాఖ మినీ గురుకులం విద్యార్థుల సంఖ్య పెంచాలని, ఈ గురుకులం ప్రస్తుతం ఐదవ తరగతి వరకు ఉందని, దీనిని అప్ గ్రేడ్ చేస్తూ 10వ తరగతి వరకు నడిపేలా ప్రతిపాదనలు సిద్ధం చేస్తే వెంటనే ప్రభుత్వం నుంచి అవసరమైన అనుమతులు జారీ చేస్తామని మంత్రి పేర్కొన్నారు. నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన పిల్లలకు మంచి భవిష్యత్తు ఉండాలని లక్ష్యంతో 200 కోట్లతో ఇండియా సమీకృత గురుకులాలను నిర్మిస్తున్నారని మంత్రి తెలిపారు. ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన గురుకులాలు ఒకేచోట అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తామని, ఈ పనులు వారం రోజులలో ప్రారంభమవుతాయన్నారు. ధర్మారం మండలంలో ఐటీఐ మంజూరు చేసామని ఈ పనులు త్వరలో ప్రారంభమవుతాయని అన్నారు. గతంలో వైయస్సార్ హయాంలో ధర్మారంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడంలో తాను కీలకపాత్ర పోషించానని, ప్రస్తుతం ఎక్కడ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టామన్నారు. సంక్షేమ శాఖ పరిధిలో వివిధ వర్గాలకు చెందిన గురుకులాలు రెహించల్ పాఠశాలలో అవుట్సోర్సింగ్ కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేసే టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ కు జీతాలు, డైట్ చార్జీలు కాస్మెటిక్ చార్జీలుగత ప్రభుత్వం నెలల తరబడి జీతాలు చెల్లించక పెండింగ్లో పెట్టేదని, ప్రస్తుతం డిప్యూటీ సీఎం సహకారంతో ప్రతినెలా 7 తేదీ లోపు ఎప్పటికప్పుడు చెల్లిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఏప్రిల్, మే నెలలో గురుకులాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి అక్కడ అవసరమైన మరమత్తు పనులు పూర్తి చేసి విద్యార్థులకు రాబోయే విద్యా సంవత్సరం నాటికి మరింత మెరుగ్గా గురుకులాలను సిద్ధం చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల కాలంలో ధర్మారం గిరిజన మినీ గురుకులం రూపు రేఖలు మారిపోయాయని కలెక్టర్ తెలిపారు. మంత్రివర్యులు ఆదేశాల మేరకు డైనింగ్ హాల్ నిర్మాణం, పిల్లల కోసం డార్మటరీ లో పడకలు గతంలో ఏర్పాటు చేశామన్నారు. నేడు పీఎం జుగా ( ప్రధాన మంత్రి జన్ జాతీయ ఉన్నత్ గ్రామ్ అభియాన్) యోజన కింద కోటీ 10 లక్షల రూపాయలు ఖర్చు చేసి హాస్టల్ భవనం, అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను చేపట్టామన్నారు.గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో ఉన్న అన్ని మినీ గురుకులాల్లో ప్రభుత్వం పిల్లలు సరదాగా గడిపేందుకు ఆట వస్తువులు, పిల్లలకు సైకిల్స్ పంపిణీ చేస్తుందని అన్నారు. మినీ గురుకులంలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక చర్యల వల్ల ఇక్కడ పనిచేసే స్టాఫ్, ఉపాధ్యాయులపై మరింత బాధ్యత రావాలని, ఇక్కడ చదివే పిల్లలందరికీ నాణ్యమైన అందేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.మిగిలిన జిల్లాలతో పోలిస్తే పనులు పెద్దపల్లి జిల్లాలోనే ముందుగా ప్రారంభమవుతున్నాయని, వీటిని నాణ్యతతో త్వరగా పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకుని రావాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం ధర్మారం లోని ప్రభుత్వ స్థలాలను జిల్లా కలెక్టర్ తో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గంగయ్య, తహసిల్దార్ శ్రీనివాస్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభలు విజయవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 1

జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ అమలు లో భాగంగా గ్రామ సభలను విజయవంతగా నిర్వహించాలి అని జిల్లా కలెక్టర్ అంకిత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గురువారం జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు, మున్సిపల్ పట్టణాల్లో వార్డు సభలను తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని సభలకు హాజరయ్యే ప్రజలకు తాగునీటి సదుపాయం కల్పించాలని అధికారులను ఆదేశించారు. అలాగే సభల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను గ్రామ, వార్డు స్థాయిలో ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని అధికారులకు సూచించారు. ఇందుకోసం ప్రతి శాఖ తమకు సంబంధించిన పథకాలపై సమగ్ర నివేదికలు సిద్ధం చేసి ప్రజలకు వివరించాలని చెప్పారు. సభలు ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా షామియానాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే వైద్య ఆరోగ్య, మహిళా శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించి గర్భిణులు, చిన్నారులకు వైద్య పరీక్షలు చేయాలని సూచించారు. విద్యాశాఖ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని, వ్యవసాయ శాఖ రైతులకు లాభదాయక పంటలు, ఉద్యాన పంటలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఏప్రిల్ 2వ తేదీ నుంచి జిల్లాలో వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేయనున్నట్లు వెల్లడించారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో సభలను




విజయవంతం చేయడం ద్వారా ప్రజల సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారం చూపడం ముఖ్య లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ప్రజలు సభలకు సమయానికి హాజరై స్థానిక సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణపు పనులు నూతన డబల్ రోడ్డు పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు







-పనులను వేగవంతం చేయాలని ఇంజనీర్లకు, అధికారులకు సూచన.

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 1 ( తెలంగాణ పత్రిక )

ఓదెల మండలం రూప్ నారాయణపేట, జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామాల మధ్య మానేరు వాగుపై నిర్మిస్తున్న హై లెవెల్ బ్రిడ్జి పనులను ప్రజా ప్రతినిధులు, సంబంధిత ఇంజనీర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు బుధవారం రోజున పరిశీలించారు. ప్రజల చిరకాల వాంఛ అయిన ఈ బ్రిడ్జి నిర్మాణం కోసం సీఎం రేవంత్ రెడ్డి సహకారం తో రూ.80 కోట్లను మంజూరు చేయించి పనులను చేపట్టడం జరిగిందని నిబంధనల ప్రకారం నాణ్యతతో పనులను చేపట్టాలని, పనులను వేగవంతం చేసి సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఇంజనీర్లకు, అధికారులకు సూచించారు. అలాగే, బ్రిడ్జికి అనుబంధంగా చేపట్టిన పొత్కపల్లి గ్రామ శివారులోని సిసి రోడ్డు పనులను కూడా ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం పోత్కపల్లి నుండి కాల్వ శ్రీరాంపూర్ వరకు రూ. 27 కోట్లతో నూతనంగా నిర్మాణం చేపడుతున్న డబల్ రోడ్డు పనులను పరిశీలించారు. తదుపరి ఓదెల మండలం రూపునారాయణపేట గ్రామంలో శ్రీ. శివ పంచాయతన అభయాంజనేయ దేవాలయ 10వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం రోజున అవాహిత దేవత ఆరాధన, అగ్ని ప్రతిష్ఠ, అవాహిత దేవత ఈవణం, నిత్యపూర్ణహుతి, మంగళహారతి మంత్రపుష్ప మహోత్సవ కార్యక్రమాన్ని కుటుంబ సమేతంగా నిర్వహించి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ఆలయంలో కుటుంబ సమేతంగా చండీయాగం హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మూల ప్రేమ సాగర్ రెడ్డి, అధికారులు,వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, పలు గ్రామాల సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సారంపల్లి లోసమగ్ర సామాజిక సమానత్వ కార్యక్రమం నిర్వహణ

**-ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ వెంకటయ్య**

కామారెడ్డి, ఏప్రిల్ 1, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కుల వివక్ష నిర్మూలనకు దిశగా నర్సంపల్లి గ్రామంలో బుధవారం సమగ్ర సామాజిక సమానత్వ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. గ్రామంలోని దళితులకు అన్ని దేవాలయాలలో ప్రవేశం కల్పించడం, సహపంక్తి భోజనాలు నిర్వహించడం వంటి కార్యక్రమాలు ఈ సందర్భంలో చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, ఎస్సీ కార్పొరేషన్ అధికారి వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ రవి, డీటీడిఓ సౌజన్య, తహసిల్దార్ హిమబిందు, ఇతర సంబంధిత అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజలు విస్తృతంగా పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం సమానత్వాన్ని ప్రతిపాదించిందని, సమాజంలో కులాల ఆధారంగా ఉన్న వివక్షలు, విభేదాలు పూర్తిగా తొలగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సమాన హక్కులతో జీవించే సమాజం నిర్మాణం మన అందరి బాధ్యత అని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా కొనసాగుతున్న కుల వివక్షను నిర్మూలించడానికి ప్రభుత్వం, అధికారులు ,ప్రజలు కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. దేవాలయాలు, సామాజిక కార్యక్రమాలు, పండుగలు వంటి అన్ని వేదికలలో ప్రతి వర్గానికీ సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. కుల వివక్ష లేదా దళితులపై ఏ విధమైన అన్యాయం జరిగినా, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాధితులు భయపడకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సమానత్వం, సామాజిక న్యాయం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని తెలిపారు. గ్రామాల్లో సామాజిక ఐక్యత పెంపొందించుకోవాలని అన్నారు. తదుపరి అదనపు కలెక్టర్, అధికారులు, ప్రజలు కలిసి గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయం, శివాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గర్భగుడిలోకి అన్ని వర్గాల ప్రజలు కలిసి ప్రవేశించడం ద్వారా సామాజిక సమానత్వానికి ప్రాతినిధ్యం వహించారు. అనంతరం



గ్రామస్తులతో కలిసి సహపంక్తి భోజనాలు నిర్వహించడం ద్వారా కుల వివక్షకు వ్యతిరేకంగా బలమైన సందేశం పంపించారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఐక్యత, సామరస్య వాతావరణాన్ని నెలకొల్పడంలో కీలక పాత్ర పోషించింది. కార్యక్రమం విజయవంతం కావడంలో గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు, అధికారులు సమన్వయంతో కృషి చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.

# కార్మికులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న లేబర్ కోడ్లను విరమించుకోవాలి

కామారెడ్డి, ఏప్రిల్ 1, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

భారత కమ్యూనిస్టు పార్టీ కామారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశం బుధవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు . ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ పాల్గొన్నారు అనంతరం ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము కార్మిక కర్షక వ్యవసాయ చట్టాలను ఏప్రిల్ ఒకటి నుండి అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వము ప్రయత్నిస్తుందని ఆమె అన్నారు ఆనాడు బ్రిటిష్ పాలనలో సాధించుకున్న కార్మిక వ్యవసాయ చట్టాలను ఎలాంటి పని గంటలు నిర్ణయించకుండా 14 గంటలు నుండి 16 గంటలు పని చేయించుకుంటున్న బ్రిటిష్ ప్రభుత్వాన్ని భారతదేశంలో కార్మికులు బ్రిటిష్ హయంలో కార్మిక సంఘాలు వాళ్ల అనేక కార్మిక ప్రజల ఉద్యమాల వల్ల సాధించుకున్నటువంటి పని భద్రత పని గంటలు చర్చల ద్వారా భారతదేశంలో ఉన్నటువంటి కోట్లాది కార్మిక రంగం ఆనాడు అనేక పోరాటాలతో కేంద్రంలో ప్రభుత్వంతో 8 గంటల నుండి 12 గంటలు పని చేయాలని నిర్ణయించింది కానీ ఇప్పుడున్నటువంటి బిజెపి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం యజమాన్యాలకు తొత్తులుగా నూతన లేబర్ కోడ్లను తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఆమె అన్నారు ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వం తో పోరాడి 29 కార్మిక చట్టాలను సాధించుకోవడం జరిగిందని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ తీసుకువచ్చి కార్మిక రంగం వ్యవసాయరంగం నిర్వహించడానికి నేటి పాలకులు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని పండించిన పంటకు కనీస గిట్టుబాటు ధర లేదని స్వామి సిఫార్సు ప్రకారం కమిటీ ప్రకారం పండించిన పంటకు కనీస మద్దతు ధర ఇవ్వటం లేదని కేంద్ర ప్రభుత్వము ఇష్ట రాజ్యాంగ అంబానీ ఆదరణకు అనుకూలంగా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పనిచేస్తున్నాయని ఏప్రిల్ ఒకటి నుండి దేశవ్యాప్తంగా అంబానీ ఆదోనిలకు అనుకూలంగా చట్టాలను తీసుకురావడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆమె అన్నారు ఇప్పటికైనా స్వతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా పోరాడి కార్మికుల హక్కులను కనీస గిట్టుబాటు ధరలను సాధించుకోవడం జరిగిందని ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమంలో నిర్వహిస్తామని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ వారు కామారెడ్డి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి. ఎల్. దశరథ్ మరియు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి బాలరాజ్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజమణి దేవయ్య సాయిలు ప్రవీణ్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసికేంద్రానికి పంపాలి

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)01 ఏప్రిల్

రాజకీయ కార్మికసంఘాల డిమాండ్ లేబర్ కోడ్లను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయబోమని కేరళ తరహాలో రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వం,కేంద్రానికి పంపాలని కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు డిమాండ్ చేశాయి. నేటి నుండి అమలులోకి రానున్న లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా బుధవారం జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ లో నిరసన వ్యక్తం చేశారు. సిఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ సభా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం దేశంలో కార్మిక శక్తిని నిర్వీర్యం చేయడానికి 44 కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చిందని విమర్శించారు. ఈ దేశంలో సంపద ను సృష్టించి సమాజానికి సేవ అందించే కార్మిక వర్గాన్ని నిర్వీర్యం చేసి, ప్రశ్నించే గొంతులను సమాధి చేయడానికి లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని విమర్శించారు. నూతన లేబర్ కోడ్ల ద్వారా దేశంలో నిరుద్యోగం పెరుగుతుందని, ఉత్పత్తి తగ్గుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గాన్ని సంఘటితం కానీయకుండా బిజెపి తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్లను ప్రజలందరూ ముఖ్య కంఠంతో ఖండించాలని కోరారు. అదేవిధంగా రైతాంగానికి వ్యతిరేకంగా నూతన జాతీయ విత్తన సవరణ బిల్లు, విద్యుత్ సవరణ బిల్లు తీసుకువచ్చి



వ్యవసాయ రంగాన్ని ధనవంతులకు అప్ప జెప్పే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేరళ తరహాలో ఈ రాష్ట్రంలో లేబర్ కోడ్ లను అమలు చేయబోమని తీర్మానం చేసి కేంద్రానికి పంపి కార్మిక వర్గ దృక్పథాన్ని నిరూపించుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం, పాత చట్టాలను యధాతథంగా అమలు చేయాలని, నూతన లేబర్ కోడ్ లను రద్దు చేయాలని లేని పక్షంలో దేశవ్యాప్తంగా కార్మిక కర్షక రాజకీయ పార్టీలతో ఐక్య పోరాటాలను సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర కార్యదర్శి గోపాల్ యాదవ్,సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి టీపీఎఫ్ రాష్ట్ర కోశాధికారి శంకర ప్రభాకర్, ఐఎఫ్టియు జమ్మిచెడు కార్తీక్,సిఐటీయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉప్పేర్ నరసింహ,వివి నరసింహ, బి ఆర్ ఎస్ వి కుర్వ పల్లయ్య టియుసిఐ నాయకులు రంగన్న,చంద్రములు,బిఆర్ఎస్వి నాయకులు కార్మికులు రాజేష్, నాగరాజ్ కోళ్ల హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు....

# అవైల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన మంత్రివర్యులు ఎమ్మెల్యే





జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 1

ఈరోజు గద్వాల్ నియోజకవర్గం గుర్రం గడ్డ గ్రామం దగ్గర, పెబ్బేర్ రోడ్డు వనపర్తి జిల్లా సమీపంలోని తూం వేణుగోపాల్ రెడ్డి అవైల్వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జిల్లా డీసీపీ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి హాజరయ్యారు... అవైల్ వాటర్ ప్లాంట్ ను రిబ్బన్ కటింగ్ చేసి మంత్రి ఎమ్మెల్యే ప్రారంభించడం జరిగింది.. రాష్ట్ర మంత్రివర్యులు సర్పంచ్ తూం కృష్ణారెడ్డి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు మంత్రివర్యులు , ఎమ్మెల్యే ప్రోప్రేటర్ తూం వేణుగోపాల్ రెడ్డి దంపతులకు శాలువా కప్పి జ్ఞాపికను ఇచ్చి ఘనంగా సత్కరించి. మంత్రిగారు ఎమ్మెల్యే వాటర్ ప్లాంట్ ను సందర్శించి పరికరాలను పరిశీలించడం జరిగింది.. వాటర్ ప్లాంట్ లోని మొదట మంత్రి ,ఎమ్మెల్యే వాటర్ ను తాగడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు జిల్లా సీనియర్ నాయకులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల మధ్యలో నుంచి సీతారాముడు రథచక్రయాత్ర





తెలంగాణ పత్రిక

జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా శిరసనగండ్ల సీతారామచంద్రస్వామి బుధవారం రోజున ఈవో మరియు ప్రధాన అర్చకుడు దేరం లక్ష్మణ్ శర్మ ఆధ్వర్యంలో చక్రతీర్థ కార్యక్రమం నీ నిర్వహించారు. చక్ర తీర్థం అంటే శ్రీ సీతారామచంద్రస్వామూలవారు తన భక్తుల కోసం, భక్తుల క్షేమం కోసం భక్తులు ఎలా ఉన్నారో స్వయంగా సీతారామచంద్ర స్వామి చూడటానికి తన కోసం వచ్చిన భక్తుల మధ్యలో నుంచి ఊరేగింపుగా భక్తులందరినీ చూసుకుంటూ డప్పు మేళంతో స్వామివారిని స్థానం చేయించి జాతర చుట్టూ జాతరలో ఊరేగింపు కార్యక్రమం చేసుకుంటూ వెళ్తారు . తన భక్తుల కోసం సీతారామచంద్రస్వామి చక్రతీర్థ రథయాత్ర చేసి భక్తులను క్షేమంగా ఉండాలని దీవిస్తాడని ప్రగాఢ నమ్మకం ఈ కార్యక్రమంలో ఈవో, అర్చకులు లక్ష్మణ చర్మ పాల్గొన్నారు .

# ముదిరెడ్డి లింగారెడ్డి జ్ఞాపకార్థం పిఎస్ స్కూల్ నందు తరగతి గదులు ఏర్పాటు



మాడుగులపల్లి/నల్గొండ/ఏప్రిల్ 1:(తెలంగాణ పత్రిక):-

మాడ్గులపల్లి మండలం ఇందుగుల గ్రామంలోని ప్రాథమిక పాఠశాల యందు తరగతి గదులు లేక విద్యార్థులు, ఉపాధ్యాయుల అనేక ఇబ్బందులు



ఎదుర్కొంటున్నారు. అయొక్క సమస్యలను గమనించిన ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి వెంటనే స్పందించి విద్య యొక్క ప్రాధాన్యతను గుర్తించి వారి తండ్రి కీ :శే :ముదిరెడ్డి లింగారెడ్డి జ్ఞాపకార్థం వారి మనుమరాండ్రు సహకారంతో అతి తక్కువ వ్యవధిలో అదునాతణమైన రెండు తరగతి గదులను నిర్మించడం జరిగింది. బుధవారం రోజు ఆ యొక్క గదులను ప్రారంభించడం జరిగింది. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు ఈ యొక్క తరగతి గదులు ఏర్పాటు చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. వారితో పాటు ఎంఈఓ వెంకటమ్మ ఊరు పెద్దలు కృష్ణయ్య, కన్నయ్య, నాగరాజు, దామోదర్ రెడ్డి, శోభన్ రెడ్డి, పరశురాములు, నరసింహ, వారితో పాటు మహిళలు ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# ఐటీ రిటర్న్స్ దాఖలు చేస్తే రేషన్ కార్డు రద్దు పై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి

-లింగంగౌడ్

మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 1:(తెలంగాణ పత్రిక)



ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ధనిక,పేద,మధ్య తరగతి అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఐటీ రిటర్న్స్ దాఖలు చేస్తున్నారని కానీ ప్రస్తుతం ఐటీ రిటర్న్స్ దాఖలు చేసిన వారి రేషన్ కార్డులు రద్దవుతాయని ప్రచారం జోరుగా సాగుతుందని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని బీసీ జేఏసీ రాష్ట్ర జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. ఆదాయం ఎక్కువ లేకున్న మధ్య తరగతి ప్రజలు వ్యక్తి గత రుణాల కోసం,ఇంటి రుణాల కోసం ఐటీ రిటర్న్స్ దాఖలు చేస్తున్నారని ఇలా మూడు సంవత్సరాల ఐటీ రిటర్న్స్ దాఖలు చేసిన వారికి మాత్రమే బ్యాంక్ లు గానీ, రాష్ట్ర ప్రభుత్వం గాని వ్యక్తిగత రుణాలు,ఇంటి లోన్లు గాని ఇస్తున్నారని అన్నారు. ఏదైనా పరిహారం పొందాలన్నా ఏదైనా వ్యక్తిగత ఆస్తులు అమ్మాలన్న ఐటి రిటర్న్స్ అనేవి తప్పనిసరి అయ్యాయని పేర్కొన్నారు. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వానికి ఆ ఆలోచన ఉంటే వెంటనే విరమించుకోవాలని లింగంగౌడ్ డిమాండ్ చేశారు.

# సర్వాయి పాపన్న విగ్రహానికి విరాళం అందజేసిన కందికట్కూర్ గౌడ సంఘం



ఇల్లంతకుంట, ఏప్రిల్ 1 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్ట కోసం ప్రతి గ్రామ గౌడ సంఘం నుంచి విరాళాలు సేకరించాలనే నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా బుధవారం మండల గౌడ సంఘం అధ్యక్షుడు గజ్జల రాజశేఖర్, పోత్తూర్ ఉప సర్పంచ్ బండారి నరేష్ గౌడ్ తదితర నాయకులు జవారిపేట గౌడ సంఘం అధ్యక్షుడు మెరుగు తిరుపతి గౌడ్, సభ్యులు మెరుగు భాస్కర్ గౌడ్, మాజీ సర్పంచ్ ముత్యం అమర్ గౌడ్‌లతో కలిసి కందికట్కూర్ గ్రామ గౌడ సంఘాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా కందికట్కూర్ గ్రామ గౌడ సంఘం సభ్యులు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్ట కోసం రూ.10,116 విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు తాళ్లపెల్లి రవి, చిక్కిళ్ల లక్ష్మణ్ గౌడ్, దొమ్మాటి శ్రీనివాస్, దొమ్మాటి వెంకన్న, దుమ్మాటి దేవయ్య, నరేష్, నర్సయ్య, రాచకొండ రోశయ్య, ముత్యం రాములు, తాళ్లపెల్లి కిషన్, తాళ్లపల్లి లక్ష్మీరాజ్యం, రాచకొండ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక లో శిధిలవస్థకు చేరిన భవన సముదాయం

-మానవాళికి పొంచి ఉన్న పెను ప్రమాదం

-పట్టించుకోని అధికారులు




వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 1 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రంలో అతి పురాతనమైన భవనాలు శిథిలవస్థకు చేరి, పెను ప్రమాదాలకు హరివిల్లుగా మారాయి. బస్టాండ్ సమీపంలోని పాత ఆంధ్ర బ్యాంకు భవన సముదాయం డంగు సున్నంతో నిర్మించి, చాలా ఏండ్లు కావస్తున్న, ప్రస్తుతం భవనాల పరిస్థితి శిధిలావస్థకు చేరి మానవాళికి ప్రమాదంగా మారాయి. ఇంటి యజమానులు తమ స్వార్థంతో బ్రతకడానికి వచ్చిన వ్యాపారస్తులకు శిథిలావస్థకు చేరిన భవనాలను అద్దెలకిస్తూ, డబ్బులను సొమ్ము చేసుకుంటున్నారు. ఆంధ్ర, ఒరిస్సా, బీహార్, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర లాంటి ఇతర రాష్ట్రాల చెందిన వలస కూలీలకు అద్దెలకిస్తూ కాలం గడుపుతున్నారు. కానీ, దురదృష్టవశాత్తు కాలం చెల్లిన భవనాలు, కాలగమనంలో, ప్రకృతి ప్రకోపానికి విధ్వంసం అయితే భవనాలలో అద్దెకున్న కుటుంబాలు కాలగర్భంలో కలవాల్సిందే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పల్లె ప్రగతి కార్యక్రమంలో శిధిలవస్థలో ఉన్న భవనాలను కూల్చి, గ్రామాలలో పెను సంచలనాలను సృష్టిస్తే, మండల కేంద్రంలో మాత్రం కొందరు వ్యక్తుల అండదండలతో యజమానులు తమ ఇష్ట రాజ్యాంగ అద్దెలకు ఇస్తూ, ఆర్థికంగా సొమ్ము చేసుకుంటున్నారు. ఇప్పటికైనా మండల, గ్రామ ప్రజా ప్రతినిధులు, అధికారులు మేల్కొని, సత్వరమే శిధిలావస్థకు చేరిన భవనాలను తొలగించి, ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని,వీణవంక గ్రామస్తులు, మేధావులు, విద్యావేత్తలు తమ ఆవేదనను వ్యక్తుపరుస్తున్నారు.

# ప్రపంచంలోనే మొట్ట మొదటి స్పోర్ట్స్ హ్యాకథన్ క్రీడాల్లో కామారెడ్డి జిల్లా విజయం

-జిల్లా క్రీడా కారులను అభినందించిన జిల్లా కలెక్టర్

కామారెడ్డి ,ఏప్రిల్ 1, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



క్రీడలు,సాంకేతికత, ఆవిష్కరణలను ఒకే వేదిక పైకి తీసుకువచ్చిన స్పోర్ట్స్ హ్యాకథాన్ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా క్రీడాకారులు పాల్గొని విశేష పతకాలు సాధించి జిల్లాకే గర్వకారణంగా నిలిచిన క్రీడాకారులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అభినందించారు. గచ్చిబౌలి స్టేడియంలో 24 గంటల పాటు నిరంతర కార్యక్రమంగా నిర్వహించిన ఈ వినూత్న స్పోర్ట్స్ హ్యాకథాన్ లో రాష్ట్రం నలుమూలల నుండి విద్యార్థులు, క్రీడాకారులు, స్టార్టప్ లు, యువ ఆవిష్కర్తలు పాల్గొని మొత్తం 2,132 ఆవిష్కరణలను రూపొందించారని తెలిపారు. యువతలో సృజనాత్మకతను వెలికి తీసే ఇలాంటి వేదికలు ఎంతో అవసరమని అన్నారు. క్రీడల్లో పనితీరు, మెరుగుదల, శిక్షణ విధానాలు, ఫ్యాన్ ఎంగేజ్ మెంట్, స్పోర్ట్స్ టెక్నాలజీ వంటి విభాగాల్లో కొత్త దారులకు ఈ ఆవిష్కరణలు బాట వేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన షటిల్ బ్యాట్మెంటన్ క్రీడాకారులు అవని రెడ్డి , ఆరాధ్య రెడ్డి గోల్డ్ మెడల్అండర్ 17 గర్ల్స్ డబుల్స్, 2కె రన్ మరియు కరాటె లో ధనుష్ కుమార్ అండర్ 14 లో గోల్డ్ మెడల్, శ్రీ వెంకట్ సిల్వర్ మెడల్అండర్ 9 బాలురు సింగిల్స్,జై ప్రీత్ మరియు జిశాన్ కాంస్య పతకంఅండర్ 13 బాలురు డబుల్స్, విష్ణు , నియాన్ కాంస్య పతకం అండర్ 15 బాలురు డబుల్స్, చేతన కాంస్య పతకంఅండర్ 15 గర్ల్స్ సింగిల్స్, అక్షర , చేతన కాంస్య పతకం అండర్ 15 గర్ల్స్ డబుల్స్ లో విజయం సాధించిన వారిని కలెక్టర్ అభినందించారు. అంతే కాకుండా జిల్లాలో క్రీడాకారులను వెలికి తీసి వారిని స్పోర్ట్స్ హ్యాకథాన్ కార్యక్రమంలో భాగస్వామ్యం చేసిన తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ ఉత్తర తెలంగాణ జోన్ సెక్రెటరీ చెల్లాపురం శ్రీకాంత్ నోకలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి రంగా వెంకటేశ్వర్ గౌడ్, కోచ్ సందీప్ గౌడ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు పిల్లలకు పౌష్టిక ఆహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

-మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం లక్ష్మి రామానంద్

నర్సంపేట ఏప్రిల్ 1 తెలంగాణ పత్రిక





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా..బుధవారం నర్సంపేట మున్సిపల్ పరిధి మహేశ్వరంలోని అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ నర్సంపేట ప్రాజెక్ట్ సిపిడిఓ మధురిమ ఆధ్వర్యంలో.. అంగన్వాడి పిల్లల తల్లులతో వంటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ ..ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గర్భిణీ బాలింత స్త్రీలతోపాటు ప్రీస్కూల్ పిల్లలకు కూడా ప్రతిరోజు పాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని.. దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.. పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలు పిల్లలకు అందజేయడం ద్వారా నేటి ఆరోగ్యవంతమైన పిల్లలు రేపటి ఆరోగ్యవంతమైన పౌరులుగా తీర్చిదిద్దబడతారని తెలిపారు.అదేవిధంగా అంగన్వాడి కేంద్రాలలో వంట గదుల పరిశుభ్రత, తాగునీటి శుద్ధి పరిసరాల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అంగన్వాడి సిబ్బందికి సూచించారు. సిడిపిఓ మధురిమ మాట్లాడుతూ..అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీగా నమోదైనప్పటినుండి 5 సంవత్సరాల పిల్లల వరకు పౌష్టికాహారం అందించడంతో పాటు ఆటపాటల విద్యను అందిస్తున్నామని.. ప్రతి అంగన్వాడీ కేంద్ర పరిధిలో గల పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి వచ్చేటట్లు ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీ చైర్మన్,సభ్యులు సహకారం అందించాలని కోరారు..ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫుడ్ ఎగ్జిబిషన్ ను మున్సిపల్ చైర్ పర్సన్ కౌన్సిలర్స్, సిడిపిఓ పరిశీలించారు.అనంతరం వంటలు చేసిన పిల్లల తల్లులకి మున్సిపల్ చైర్ పర్సన్ , సిడిపిఓ బహుమతులను ప్రధానం చేశారు..అదేవిధంగా 14,15వ వార్డులోని మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు..ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ పారిజాతం, మున్సిపల్ కౌన్సిలర్స్ ఏవూరి శ్రీనివాస రెడ్డి,బుస శిరీష రాజు, శ్రీరామోజు రోజారాణి, పొన్నాల మనీష ప్రకాష్, అంగన్వాడీ టీచర్స్ నల్లా భారతి, రాధ, శిరీష, కవిత, రమ, సజాత ,రాణి, అరుణ, సుశీల, పద్మ, కళ్యాణి, అంగన్వాడీ పిల్లల తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీ డబ్ల్యు జె ఫ్ ) నూతన కమిటీ నియామకం

వేములవాడ ,ఏప్రిల్, 1, తెలంగాణ పత్రిక.





తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ పెడరేషన్ (టీ డబ్ల్యూ జె ఫ్ ) కార్యవర్గం వేములవాడ పట్టణంలో మున్నూరు కాపు సత్రం లో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య, రాష్ట్ర కో కన్వీనర్ బాబురావు, రవికుమార్ జిల్లా అధ్యక్షులు పెరిక రవి హాజరయ్యారు.రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య ఆధ్వర్యంలో ఎలక్షన్ నిర్వహించగా అధ్యక్ష పదవికి కొప్పుల ప్రసాద్, బొప్ప బిక్షపతి పోటీ పడగా రహస్య బ్యాలెట్ ఓటింగ్ లో అధ్యక్షునిగా బొప్ప బిక్షపతి (ప్రజా జ్యోతి) గెలుపొందారు. కార్యదర్శిగా గొల్లపల్లి వేణు (ఇంద్రప్రభ), ఉపాధ్యక్షులుగా కవ్వాల సురేందర్, కోశాధికారిగా సాహెద్ పాషా, జాయింట్ సెక్రెటరీలుగా మోటం సంజీవ్ (తెలంగాణ పత్రిక), చింతల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా నడిగట్ల మధు, చక్రహరి దేవేందర్ రాజ, నడికట్ల బిక్షపతి, బోడ్ల భరత్ బాబు, కొమురవెల్లి మునిష్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య ఫెడరేషన్ రాష్ట్ర నాయకులను, ఎన్నికైన వేములవాడ కమిటీ నాయకులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

# గూడూరు అంగడి (సంత) లీజును దక్కించుకున్న భూక్య సురేష్ నాయక్

-అంగడి బాధ్యతలను అప్పగించిన మేజర్ గూడూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్

పెద్ద గూడూరు/కొత్తగూడ/గంగారంఏప్రిల్ 01 (తెలంగాణ పత్రిక)



మహబూబాబాద్ జిల్లా, బుధవారం రోజున గూడూరు మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో, ప్రతి బుధువారం జరిగే అంగడి (సంత) లీజ్ గడువు ముగియడం తో, కొత్త లీజ్ టెండర్లను పిలువగా టెండర్ లో అంగడి లీజ్ ను ప దక్కించుకున్న భూక్యా సురేష్ నాయక్ కు, బుధవారం రోజున అంగడి బాధ్యతలు అప్పగించిన, గూడూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కోమ్మలు నాయక్. వారితో పాటు గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ భీరం శ్రీపాల్ రెడ్డి, గూడూరు మేజర్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ చంటి స్వామి, జిల్లా మైనారిటీ సెల్ కార్యదర్శి ఎం డి. రసూల్, బ్లాక్ కాంగ్రెస్ అధికారిక ప్రతినిధి శివరాత్రి సంపత్, టౌన్ కార్యదర్శి సూర శ్రీను, వార్డు సభ్యులు ఇనుముల యాకంబ్రం, వాంకుడోత్ శ్రీనివాస్, ఊట్ల శిరీష రాజేష్, పత్తేం వెంకన్న, గోనే శిరీష శోభన్, చీరబోయిన కుమార్, నక్క సతీష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల శ్రీను, వీరమల్లు, నాగయ్య, పేరాల సురేందర్, రూపురెడ్డి వెంకటరెడ్డి, ధోని యాదగిరి, ఎం డి అంకుష్. ఎండి. హుసేన్, ఎండి. షాజహాన్, తంగెళ్లపల్లి సునీల్, ఓర్సు సూరయ్య, పాపని శ్రీను, నాగెల్లి వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సేవలను ప్రశంసిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ చైర్‌పర్సన్ జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 1, (తెలంగాణ పత్రిక)



మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడవాల జ్యోతి లక్ష్మణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వృద్ధుల సంరక్షణకు చట్టబద్ధమైన భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'తెలంగాణ ఉద్యోగుల తల్లిదండ్రుల పోషణ, జవాబుదారీతనం, పర్యవేక్షణ చట్టం-- 2026' బిల్లును రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించడం సంక్షేమ దిశలో కీలక ముందడుగని ఆమె పేర్కొన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రవేశపెట్టిన ఈ బిల్లు వయోవృద్ధులకు ఆర్థిక, సామాజిక భరోసా కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. మంత్రి ప్రజా సంక్షేమంపై స్పష్టమైన దృష్టితో, వేగవంతమైన నిర్ణయాలతో పనిచేస్తున్నారని, బలహీన వర్గాల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు. వయోవృద్ధుల సమస్యలను పరిష్కరించే దిశగా తీసుకున్న ఈ చట్టపరమైన నిర్ణయం ఆయన నాయకత్వానికి నిదర్శనమని పేర్కొంటూ, మంత్రి ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షు పొందాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహిస్తూ ప్రజాసేవలో మరిన్ని మైలురాళ్లు సాధించాలని ఆకాంక్షించారు.

తెలంగాణ పత్రిక

## సీఎం రిలీఫ్ ఫండ్ ఒక సహాయ నిధి

చేగుంట ఏప్రిల్ 01 (తెలంగాణ పత్రిక)



మెదక్ జిల్లా చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ మరియు టిఆర్ఎస్ చేగుంట మండల పార్టీ అధ్యక్షులు నారాయణరెడ్డి గ్రామం సర్పంచ్ కోమండ్ల జ్యోతి రామ్ రెడ్డి గత నాలుగు నెలల క్రితం కొమ్ము పెద్ద భూమయ్య పెరాలసిస్ రావడం వల్ల అతనికి ఎంతో కొంత సహకారం నిమిత్తం 25 వేల రూపాయలు రాంరెడ్డి చేతుల మీదుగా చెక్కు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎగ్గడి శేఖర్ ముప్పిడి మల్లయ్య మల్లయ్య వంగ ప్రభాకర్ మాజీ ఎంపిటిసి గుండమైన బాలపోశయ్య కుమ్మ శ్రీనివాస్ ఇతరులు పాల్గొన్నారు

## అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్

-గూడూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్
వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్



పెద్దగూడూరు/కొత్తగూడ/గంగారం:-ఏప్రిల్01(తెలంగాణపత్రిక)

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని గొల్లగూడెం లో గల అంగన్వాడీ కేంద్రం ను సందర్శించి, అంగన్వాడీ వసతులను పరిశీలించి, పిల్లలకు అందవలసిన పౌష్టిక ఆహారం, పిల్లలకు సంబంధించిన ఆహార సంబంధిత వస్తువులు ఎటువంటి దుర్వినియోగం కాకుండా, మెనూ ప్రకారం పిల్లలకు టైం ప్రకారం ఆహార పదార్థాలు అందజేయాలని అంగన్వాడీ టీచర్లకు సూచించి, పిల్లలకు వండిన వంట పదార్థాలను పరిశీలించిన, గూడూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్, గూడూరు మేజర్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ చంటి స్వామి, జిల్లా మైనారిటీ సెల్ కార్యదర్శి ఎండి. రసూల్, వార్డు సభ్యులు నక్క సతీష్, చీరబోయిన కుమార్, వంకుడోత్ శ్రీను, గూడూరు మండల కాంగ్రెస్ నాయకులు మండల శ్రీను, రాంచంద్రు, రంజిత్, అంగన్వాడీ సూపర్ వైజర్ కళావతి, అంగన్వాడి టీచర్, ఆయా, తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు సిఐ వినయ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసిన సర్పంచ్ మమత భాస్కర్ నాయక్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఏప్రిల్ 01. (తెలంగాణ పత్రిక ):



- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన, సీఐ వినయ్ కుమార్ ను, బుధవారం రోజున పొనుగోడు గ్రామ సర్పంచ్ బానోత్ మమత భాస్కర్ నాయక్ మర్యాద పూర్వకం గా కలిసి, శాలువాతో సత్కారించారు. పొనుగోడు గ్రామం లో నేర నియంత్రణ, లతో పాటు ఎలిమెంట్ యొక్క ఉపయోగాలను గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరిని వివరిస్తామని గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకుంటామని, సిఐ విజయ్ కుమార్ కు హామీ ఇచ్చారు. అదే విధంగా పొనుగోడు గ్రామం ప్రజలపై సిఐ యొక్క ప్రేమాభిమానాలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ముత్యం లక్ష్మయ్య, వార్డ్ సభ్యులు బానోత్ మన్న నాయక్ లు పాల్గొన్నారు.

## నేడు షబ్బీర్ అలీ దోమకొండకు రాక

-టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు సీతారాం మధు

కామారెడ్డి ,ఏప్రిల్ 1,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రానికి గురువారం ఉదయం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అభివృద్ధి కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా పాల్గొంటారని దోమకొండ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు సీతారాం మధు తెలిపారు. ప్రజా పాలన 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా గురువారం దోమకొండ మండల కేంద్రానికి షబ్బీర్ అలీ గారు వస్తున్నారని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేస్తారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమాలలో గ్రామ ప్రజలు పెద్దలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

# నేడు హనుమాన్ విజయో త్సవ ర్యాలీ

-లెక్చరర్ ఉమాశేషారావు

కామారెడ్డి ,ఏప్రిల్ 1,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

హనుమాన్ విజయోత్సవం అనేది హిందూ ధర్మంలో ఎంతో ముఖ్యమైన పండుగ శ్రీ హనుమంతుడు ధైర్యము భక్తి శక్తి నిస్వార్థ సేవలకు ప్రాతిక ఆయన జన్మదినాన్ని హనుమా న్జయంతిగా జరుపుకుంటారు ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా భక్తులు ఉత్సాహంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తారు. హనుమాన్ విజయోత్సవ ర్యాలీలు భక్తిభావాన్ని ప్రతిబింబిస్తాయి ర్యాలీలో భక్తులు కేసరియా జండాలు పట్టుకొని జైశ్రీరామ్ జై హనుమాన్ వంటి నినాదాలు చేస్తూ ఊరేగింపు నిర్వహిస్తారు. కొందరు యువకులు హనుమంతుని వేషాధారణలో పాల్గొని ఆయన వీరత్వాన్ని చూపించే విన్యాసాలు చేస్తా రు. ఈర్యాలీ లు గ్రామాల నుండి పట్టణాల వరకు ప్రతి చోట కూడా ఘనంగా జరుగుతాయి. ర్యాలీలో భజనలు కీర్తనలు కార్మిక గీతాలు విని పిస్తాయి. హనుమాన్ చాలీసా పారాయణం కూడా విస్తృతంగా జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ప్రజలు ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడం కాకుండా ఐక్యత భావాన్ని కూడా బలపరుస్తాయి. అయితే ర్యాలీ నిర్వహించే సమయంలో శాంతి సామ రస్యాన్ని కాపాడడం ఎంతో ముఖ్యం. ట్రాఫిక్ సమస్యలు లేకుండా ఇతరులకు ఇబ్బంది కలగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలి. మొత్తంగా ఉత్సవాలు మనకు ధర్మం, కర్తవ్యం, గుర్తు చేస్తూ సమాజాన్ని ఒక దారిలో నడిపించే శక్తిగా ఉంటాయి. రాముని కి గొప్ప శిష్యుడు గా, దుష్ట శక్తుల నివారణ కు ప్రతి గ్రామం లో కొలువైన దేవుడు ఆంజనేయుడు. జై శ్రీ రాం జై అంజనేయం. మనోజవం మారుతుల్య వేగం జితేంద్రియం బుద్ధిమాతం వరిష్టం వాతజ్మజం వానరాయుద ముఖ్యం శ్రీరామదూతం శిరసం నవమి.



# రైతులను నిలువునా దోచుకుంటున్న రైస్ మిల్లర్స్ బంటు వెంకటేశ్వర్లు

-దేశంలో ఏ వస్తువు తయారు చేసిన వారే రేటు నిర్ణయించుకుంటారు రైతులు పండించిన పంటకు మిల్లర్స్ రేటు నిర్ణయించడం దుర్మార్గమైన చర్య

మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 1:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ లో రైతులను మిల్లర్స్ నిలువునా ముంచుతున్నారు అని రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే రెండో స్థానం లో ఉన్నటువంటి మిర్యాలగూడ పట్టణంలోని రైస్ మిల్లులలో రైతులకు అన్యాయం జరుగుతుందని వారు అన్నారు. కావున మిర్యాలగూడలో గత వారం రోజుల క్రితం ఒక క్వింటా వడ్లకు 2750 రూపాయలు ఖరీదు పెట్టి కొన్నటువంటి మిల్లర్లు రోజుకు వంద రూపాయలు తగ్గించుకుంటూ వచ్చి నిన్న ఒక్కరోజే ఉదయం 2600 మధ్యాహ్నం 2500 రాత్రి 2400 రూపాయలు ఖరీదు చేయడం జరిగింది. ఒక్క రోజులోని 200 రూపాయలు ధర తగ్గించి ధాన్యాన్ని కొనుగోలు చేసినారు. ఈరోజు 2400 నుంచి 2250 వరకు ఖరీదు చేస్తున్నారు. ధరకు ఒక హద్దులేదని మిల్లర్లు కొనుగోలు చేసే ధాన్యాన్ని చూస్తుంటే అర్థమవుతోంది అని అన్నారు. రైతు ఆరు కాలం కష్టపడి గింజ గింజ పోగు చేసి మిల్లుకు తోలుకొని వస్తే దానికి అనేక కొర్రీలు పెట్టి ధాన్యాన్ని కొనుగోలు చేసే ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఒక్కొక్క ఏరియాలో రోజుకు ఒక మిల్లు ఖరీదు లేదని కొనుగోలు చేయకుండా ఆపి సాయంత్రం కల్లా రైతులు ఒకేసారి ధాన్యాన్ని తీసుకొని రావటం వలన వాళ్ళ ఇష్టానుసారంగా ఖరీదు చేస్తా ఉన్నారు. దాని వలన రైతులు పెట్టినటువంటి పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని వారన్నారు. భారతదేశంలో ఎవరికైనా విలువ ఉన్నది గాని ధాన్యాన్ని పండించే రైతుకు మాత్రం ఏ మాత్రం విలువ లేదని అర్థమవుతావుంది రైతే ఈ దేశానికి వెన్నుముక అన్నటువంటి ఈ ప్రభుత్వాలు రైతుల కష్టాలు మాత్రం ఏమాత్రం పట్టి ఉండమని వారన్నారు. ఈ దేశంలో గుండు పిన్ను తయారు చేసే వాడు సూది రేటుని వాడే నిర్ణయిస్తాడు రైతులు కొనుగోలు చేసే ఫర్టిలైజర్ గానీ పురుగు మందులు గాని తయారు చేసేవాడే దాని రేటును వారే నిర్ణయిస్తాడు రైతు పండించినటువంటి పంటను మాత్రం రేటుని మిల్లర్లు నిర్ణయిస్తున్నారు. రైతులకు ఏ మాత్రం స్వేచ్ఛ లేదని అర్థమవుతున్నాయని వారు అన్నారు. వారం రోజులు లోపుని ఒకేసారి ధాన్యానికి రేటు తగ్గించినారని వారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు మంచి రేటు వచ్చే విధంగా చూడాలని వారన్నారు ఈ కార్యక్రమంలో కండస్వామి, వేణు, కిరణ్, వెంకటయ్య, వేణు, రవి, గోవిందు, నగేష్, రామకృష్ణ, వరప్రసాద్, వరుణ్, సింహాద్రి, తదితర రైతులు పాల్గొన్నారు.



# కొత్త కార్మిక చట్టాలను రద్దు చేయాలి నల్ల బ్యాడ్జీలతో నిరసన

-కార్మిక హక్కులను కాల రాస్తే ఏ ప్రభుత్వానికి చరమగీతం పాడుతాం
-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మల్లు గౌతమ్ రెడ్డి.
-సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రవి నాయక్.

మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 1:(తెలంగాణ పత్రిక):-

కేంద్రంలోని బిజెపి మోదీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను సవరించే పేరుతో కార్మిక వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి, ఇవాళ ఏప్రిల్ 1నుండి అమలు చేస్తామని ప్రకటించిన నిర్ణయాన్ని తీవ్రంగా నిరసిస్తూ భారత జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు ఈ రోజు "బ్లాక్ డే"గా పాటించడం జరిగింది. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ, ఈ కొత్త లేబర్ కోడ్‌లు కార్మికుల హక్కులను దెబ్బతీసే విధంగా ఉన్నాయని, ఉద్యోగ భద్రత, వేతనాలు, సంక్షేమ హక్కులపై ప్రతికూల ప్రభావం చూపుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల ప్రయోజనాలను కాపాడాల్సిన ప్రభుత్వం, కార్పొరేట్ ప్రయోజనాలకు అనుకూలంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. కార్మిక సంఘాల పిలుపు మేరకు వివిధ ప్రాంతాల్లో నిరసన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించబడినాయి. కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ వ్యతిరేకతను తెలియజేశారు. కార్మికుల హక్కులను పరిరక్షించే వరకు, ఈ కార్మిక వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకునే వరకు తమ పోరాటం కొనసాగుతుందని కార్మిక సంఘాలు స్పష్టం చేశాయి. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కంచి కేశవులు, మిర్యాలగూడ అధ్యక్షులు వల్లాల రవి, కోడి రెక్క మల్లయ్య,ఉంగరాల వెంకటి, వెంకటయ్య, పసల ఇన్నయ్య, కుమెర జానీ, ఉపేందర్, జల్లా రాంబాబు, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పేరుపల్లిలో పూలే--అంబేద్కర్ జయంతి వేడుకలకు -- పోస్టర్ ఆవిష్కరణ

-వ్యవస్థాపక అధ్యక్షులు దామాల సర్వయ్య

ఖమ్మంఏప్రిల్ 1,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

పేరుపల్లి గ్రామంలో పూలే--అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భీమ్ మిషన్ ఐడియాలజీ ఫౌండర్ ప్రెసిడెంట్ దామాల సర్వయ్య హాజరై పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 14న పూలే--అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. సమాజంలో సమానత్వం న్యాయం కోసం అంబేద్కర్ చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని సూచించారు. అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఛైర్మన్ దామాల సత్యం మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధనలో యువత ముందుండాలని కోరారు. జయంతి రోజున నిర్వహించే ర్యాలీలో ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దామాల వెంకన్న, అజ్మీరా రాందాస్, పప్పుల శ్రీను, బానోత్ నెహ్రూ, వరద సాయికుమార్, నరేందర్, దాసూరు తుమ్మల రమణ, ధార విజయలక్ష్మి తదితర నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

